# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 365, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 19 - మార్చి - 2025


## హౌతీలపై అమెరికా దాడులు

31మంది మృతి


అంతర్జాతీయ జలాల్లో రాకపోకలు సాగించే అమెరికా రవాణా నౌకలు, యుద్ధనౌకలే లక్ష్యంగా రాకెట్ దాడులకు తెగబడుతున్న యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులపై ట్రంప్ సర్కారు విరుచుకుపడింది.



వెస్ట్ పామ్ బీచ్ (యూఎస్): అంతర్జాతీయ జలాల్లో రాకపోకలు సాగించే అమెరికా రవాణా నౌకలు, యుద్ధనౌకలే లక్ష్యంగా మిగతా 2లో

## మీ టైమ్ అయిపోయింది'.. వారికి ట్రంప్ హెచ్చరిక

యెమెన్‌లో హౌతీలపై అమెరికా సైన్యం విరుచుకుపడింది. హౌతీలపై అమెరికా జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 24 మంది మరణించారు.






సానా: యెమెన్‌లో హౌతీలపై అమెరికా సైన్యం విరుచుకుపడింది. హౌతీలపై అమెరికా జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 24 మంది మరణించారు. మిగతా 2లో

## పోలవరం ఎత్తును తగ్గించింది జగన్ ప్రభుత్వమే



- పోలవరం కోసం 2014 నుంచి ఇప్పటివరకు రూ.19,396 కోట్లు ఖర్చు చేసినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.
- శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు.
- "పోలవరం కోసం కేంద్రం రూ.17,860 కోట్లు చెల్లించింది.

అమరావతి: పోలవరం కోసం 2014 నుంచి ఇప్పటివరకు రూ.19,396 కోట్లు ఖర్చు చేసినట్లు మిగతా 2లో

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై వైసీపీ ఆరోపణలకు మంత్రి లోకేశ్ కౌంటర్

ఏపీకి యూనివర్సిటీలు రాకుండా గత ప్రభుత్వం అడ్డుకుంది.. మండలిలో మంత్రి లోకేశ్

యూనివర్సిటీల చట్టానికి వైసీపీ ప్రభుత్వం ఐదుసార్లు సవరణ చేసిందని ఆరోపణ

వైసీపీ సవరణలతో ఈ చట్టం యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా మారిందని వెల్లడిం

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై వాస్తవాలను వినే పరిస్థితిలో వైసీపీ లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దుయ్యబట్టారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థికసాయంపై మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సమాధానం ఇచ్చారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో వైసీపీ అవాస్తవాలు ప్రచారం చేస్తుందంటూ మంత్రి లోకేశ్ కలగచేసుకుని వైసీపీ సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టారు.

ఆంధ్రప్రదేశ్ లో ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటును తమ ప్రభుత్వం స్వాగతిస్తోందని మంత్రి నారా లోకేశ్ మండలిలో పేర్కొన్నారు.

ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చారు.

తమ ప్రభుత్వం గతంలో, ప్రస్తుతం కూడా గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీల ఏర్పాటును ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కచ్చితంగా చెల్లిస్తాం

**విద్యారంగంపై చర్చ కావాలని అడిగి.. వైసీపీనే పాల్గొనలేదన్న మంత్రి**

**వాస్తవాలు వినే పరిస్థితిలో వైసీపీ లేదని ధ్వజం**

**బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీలకు ప్రాధాన్యం ఇచ్చిందని విమర్శ**




ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై వాస్తవాలను వినే పరిస్థితిలో వైసీపీ లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థికసాయంపై మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సమాధానం ఇచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో వైసీపీ అవాస్తవాలు ప్రచారం చేస్తుందంటూ మంత్రి లోకేశ్ కలగచేసుకుని వైసీపీ సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టారు. మంత్రి మాట్లాడుతూ.. విద్యారంగంపై శాసనమండలిలో చర్చ జరిగితే వైసీపీ సభ్యులు ఎందుకు బయటకు వెళ్లారు? ఈ విషయాలన్నీ ఆ రోజు చెప్పాం. మీరెందుకు బాయ్ కాట్ చేశారు? ఆ రోజు జరిగిన చర్చలో మిగతా 2లో

## అందులో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా

కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు

నేడు సభలో స్వర్ణాంధ్ర విజన్ పై లఘు చర్చ

10 సూత్రాల ఆధారంగా విజన్ అమలు చేస్తున్నామన్న చంద్రబాబు




స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ పై నేడు ఏపీ అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, 10 సూత్రాలు నిర్దేశించుకుని స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులేస్తున్నామని చెప్పారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలతో దేశం అభివృద్ధి బాటలో ముందుకు పోతోందని... ఈ సంస్కరణల్లో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నానని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు నెంబర్ వన్ గా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి వందేళ్లు పూర్తవుతాయని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం, మిగతా 2లో

## తప్పు మీది కాదు, అంతా ఈవీఎంలదే

- తప్పు మీది కాదు.. అంతా ఈవీఎం లదేనని, మీరు ముందే చెప్పారు కదా అని మాజీమంత్రి, వైఎస్ఆర్సీపీ నేత ఆర్కే రోజా అన్నారు.



- పాఠశాలల నిర్వహణపై ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు.

తప్పు మీది కాదు.. అంతా ఈవీఎం లదేనని, మీరు ముందే చెప్పారు కదా అని మాజీమంత్రి, మిగతా 2లో

## సహకార బ్యాంకుల్లో అవినీతిపై అచ్చెన్న సమాధానం ఇదీ

**అవినీతి వాస్తవం.. చర్యలు తప్పవు: మంత్రి అచ్చెన్న**

సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో దోపిడీ జరిగిందని తెలిపారు.



ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన బ్యాంకు ద్వారా దోచేశారన్నారు.

అమరావతి: సహకార బ్యాంకుల్లో అవకతవకలపై శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో మిగతా 2లో

## రైతుల త్యాగమే జిల్లాకు అధిక పరిశ్రమలు

**రాబోయే కాలంలో పాలమూరు ప్రాజెక్ట్ పూర్తవుతుంది**

రైతుల పక్షపాతిగా,రైతు మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందన్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



మహేశ్వరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రైతుల పక్షపాతిగా,రైతు మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందన్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలోని మిగతా 2లో

## ఆ వార్త బయటకు రాకుండా తొక్కిపెట్టారు



- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం అయిపోయిందని బీఆర్ఎస్ సభ్యుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుంది ప్రభుత్వం తీరు: కేటీఆర్

'ఎక్స్' వేదికగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పొలాలను ఎండబెట్టి ఇసుక వ్యాపారం చేస్తుందన్న కేటీఆర్

నీళ్లన్నీ తరలించుకు పోయిన తర్వాత ప్రభుత్వం తీరిగ్గా టెలీమెట్రీల గురించి మాట్లాడుతుందని ఎద్దేవా

అసెంబ్లీ సమావేశం నుంచి బయటికి వచ్చిన కేటీఆర్.. మీడియా పాయింట్ లో చిట్ చాట్ నిర్వహించారు.

ఇసుక మాఫియా పై వస్తున్న వార్తల పట్ల ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. ద కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు.

## రేవంత్ ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలియదా...

**చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లుంది ప్రభుత్వం తీరు..**



రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలియదా అని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి



- బీజేఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆరోపణ
- మేనిఫెస్టోలో లేని అంశాలను తెరపైకి తెస్తున్నారంటూ ఆగ్రహం మిగతా 2లో

# హౌతీలపై అమెరికా దాడులు

రాకెట్ దాడులకు తెగబడుతున్న యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులపై ట్రంప్ సర్కారు విరుచుకుపడింది. శనివారం హౌతీ స్థావరాలపై బాంబులు, రాకెట్లు, క్షిపణి దాడులతో బెంబేలెత్తించింది. ఈ దాడుల్లో ఇప్పటిదాకా 31 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని హౌతీ రెబెల్స్ అధికారం ప్రకటించారు. "మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే. 101 మందికి పైగా గాయపడ్డారు" అని హౌతీల ఆధ్వర్యంలో నడిచే ఆరోగ్య శాఖ అధికారం పేర్కొంది. హౌతీలకు ఇక మూడినదని ఈ సందర్భంగా ట్రంప్ ఘాటు హెచ్చరికలు కూడా జారీ చేశారు. "ఉగ్రవాదుల స్థావరాలు, వారి నేతలు, క్షిపణి రక్షణ వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు కొనసాగుతాయి. అంతర్జాతీయ జలాల్లో స్వేచ్ఛగా సముద్రయానం చేయకుండా ఏ ఉగ్ర శక్తి ఇక అమెరికాను ఆపలేదు. స్వేచ్ఛాయుత సరకు రవాణాయే మా లక్ష్యం" అని తన సోషల్ సైట్ 'ట్రూత్ సోషల్‌'లో పోస్ట్ చేశారు. హౌతీలకు ఇకనైనా మద్దతు మానుకోవాలని ఇరాన్‌ను హెచ్చరించారు. అమెరికా వైమానిక దాడుల వల్ల యెమెన్ రాజధాని సనాతో పాటు ఉత్తర ప్రావిన్స్ సాదలోనూ పేలుళ్లు సంభవించాయి. ఆదివారం తెల్లవారుజామున హొదైదా, బైదా, మరీబ్ ప్రావిన్స్‌ల్లోనూ వైమానిక దాడులు జరిగినట్టు హౌతీలు వెల్లడించారు. వైమానిక దాడులు ఇక రోజూ కొనసాగుతాయని అమెరికా ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. వీటికి బెదిరేది లేదని హౌతీలన్నారు. "అమెరికాకు దీటుగా బదులిస్తాం. గాజాకు తోడుగా నిలుస్తాం. ఎలాంటి సవాళ్లు ఎదురైనా వారిని ఒంటరిగా వదిలేయం" అని హౌతీ మీడియా కార్యాలయం ఉపసారథి నస్రుద్దీన్ అమీర్ ప్రకటించారు.

## మీ టైమ్ అయిపోయింది'.. వారికి ట్రంప్ హెచ్చరిక

ఈ నేపథ్యంలో దాడులపై ట్రంప్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హౌతీల టైమ్ ముగిసిపోయింది. దాడులకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందే అంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి.హౌతీలు బలంగా ఉన్న యెమెన్ రాజధాని సానాపై అమెరికా దళాల దాడులు కొనసాగుతున్నాయి. అమెరికా బాంబు దాడులతో సానా చుట్టుపక్కల ప్రాంతాల్లో భూమి కంపించింది. భారీ మొత్తంగా బాంబు దాడులు చేయడంతో 24 మంది చనిపోయారు. వీరిలో నలుగురు చిన్నారులు, ఒక మహిళ ఉన్నారు. ఈ నేపథ్యంలో దాడులపై ట్రంప్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ క్రమంలో ట్రంప్.. 'హౌతీ ఉగ్రవాదులందరికీ హెచ్చరిక. వారి సమయం ముగిసింది. ఈ రోజు నుంచే మీ దాడులకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందే. కాదంటే గతంలో ఎన్నడూ చూడనంతగా నరకాన్ని చూస్తారు' అంటూ హెచ్చరించారు. ఇదే సమయంలో ఇరాన్‌ను కూడా ట్రంప్ హెచ్చరించారు. హౌతీలకు మద్దతు తక్షణం ఆపాలని చెప్పారు.

## పోలవరం ఎత్తును తగ్గించింది జగన్ ప్రభుత్వమే

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానాలిచ్చారు. "పోలవరం కోసం కేంద్రం రూ.17,860 కోట్లు చెల్లించింది. ప్రాజెక్టు వల్ల 96,660 కుటుంబాలు ముంపునకు గురవుతున్నాయి. నిర్వాసితులకు తొలి దశలో రూ.1,203 కోట్లు అందించాం. ఇంకా 18,266 కుటుంబాలకు రూ.1340 కోట్లు చెల్లించాలి. ఇప్పటివరకు 12,797 నిర్వాసితుల కుటుంబాలను తరలించాం. ఇంకా 27,263 కుటుంబాలను తరలించాలి.75 నిర్వాసితుల కాలనీల్లో 49 నిర్మాణంలో ఉన్నాయి. ఆగస్టు లోపు భూసేకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తొలి దశ ఆర్అండ్ఆర్‌ను 2026 జూన్ లోపు పూర్తి చేస్తాం. పోలవరం ఎత్తును జగన్ హయాంలోనే రెండుగా విభజించారు. పోలవరానికి 41.15 మీటర్ల ఎత్తు ప్రతిపాదన పెట్టింది వైకాపా ప్రభుత్వమే. పోలవరం ఎత్తు ఎందుకు తగ్గించారో జగన్‌నే అడగాలి. నిర్వాసితుల కాలనీల్లో ఒక్క ఇంటికీ ఆయన హయాంలో పునాది వేయలేదు" అని నిమ్మల రామానాయుడు అన్నారు.

## తప్పు మీది కాదు, అంతా ఈవీఎంలదే

వైఎస్ఆర్సీపీ నేత ఆర్కే రోజా అన్నారు.పాఠశాలల నిర్వహణపై ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆ.మె.. మెడికల్ కాలేజీలకు మంగళం పాడేశారని, రైతు భరోసా కేంద్రాలను ఎత్తేస్తున్నారని, ఇప్పుడు బడుల వంతు వచ్చిందని అని అన్నారు. అలాగే అయినా.. "విద్య ప్రభుత్వ బాధ్యత కాదు" అని మంత్రి మీరు చెప్పారు కదండి అంటూ.. తప్పు మీది కాదు.. తప్పంతా ఈవీఎంలదేనని ఎద్దేవా చేశారు.ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్రామంలో ఒకే పాఠశాల ఉండాలా..?, గ్రామంలో ఎన్ని బ్రాందీ షాపులైనా, ఎన్ని బెల్ట్ షాపులైనా ఉండవచ్చా..? అని ప్రశ్నించారు. బాగుందయ్యా.. బాగుంది అని ఊరంతా గుసగుసలాడుకుంటున్నారని తెలుస్తోంది! అని రోజా రాసుకొచ్చారు. కాగా ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం.. ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ఆలోచనలో ఉన్నదని, రాష్ట్రంలోని 32, 596 ప్రైమరీ స్కూళ్లను మూసివేతకు రంగం సిద్ధం చేస్తోందని వార్తలు ఊపందుకున్నాయి. దీంతో వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పాలన చేతకాక ఇలా స్కూళ్లకు మంగళం పాడే పని పెట్టుకున్నారని ఆరోపిస్తున్నారు.

## ఆ వార్త బయటకు రాకుండా తొక్కిపెట్టారు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం అయిపోయిందని బీఆర్ఎస్ సభ్యుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.అసెంబ్లీ లో డైట్ చార్జీలు , కాస్మొటిక్ చార్జీల పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ వచ్చాక ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులు తారుమారు అయ్యాయని కామెంట్ చేశారు. ఇప్పటి వరకు 83 మంది గురుకుల హాస్టల్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఫుడ్ పాయిజనింగ్ , పాము కాట్లతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టి తీసుకొచ్చారు.దుబ్బాక నియోకవర్గంలోని బీసీ హాస్టల్‌లో ఆరో తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. రెండు రోజుల నుంచి ఆ విద్యార్థి కోమాలోనే ఉన్నాడని పేర్కొన్నారు. ఈ వార్త ఎక్కడా బయటకు రాకుండా ప్రభుత్వం తొక్కిపెట్టిందని ప్రభాకర్ రెడ్డి సభలో ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైట్ చేస్తున్నాయని, బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, మేనిఫెస్టోలో లేని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళన, హైడ్రా వంటి అంశాలను ఎందుకు తెరపైకి తెస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్ దుబాయ్ లో ఏం చేశారో రికార్డులు ఉన్నాయని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ, వాటిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ వంటి అంశాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి హామీలను విస్మరించి, ప్రశ్నలకు దాటవేస్తూ ఏకపాత్రాభినయం చేస్తున్నారని అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇవాళ అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సమాధానాలు చెప్పకుండా ఎదురుదాడి చేస్తున్నారని, ఆయన ప్రసంగం నిస్సారంగా ఉందని తెలిపారు.శాసనసభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అయితే వాటి ఊసే లేదని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని ఆయన విమర్శించారు. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని చెప్పడం సరికాదని, రుణమాఫీ పూర్తయిందని గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారని ఆయన ఆరోపించారు. నిర్మల్ జిల్లాలో రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే తాను ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

## రైతుల త్యాగమే జిల్లాకు అధిక పరిశ్రమలు



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...దేశ చరిత్రలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు.రాబోయే కాలంలో పాలమూరు ప్రాజెక్ట్ పూర్తవుతుందన్నారు.రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందిస్తామన్నారు.గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు.సాంకేతిక ఇబ్బందులు వల్ల రెండు లక్షల రుణమాఫీ కొద్దిగా ఆలస్యం జరిగిందన్నారు.రైతు రుణమాఫీ పై ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు.ప్రతిపక్షాల చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.రైతుల త్యాగ ఫలితామే రంగారెడ్డి జిల్లాకు అధిక పరిశ్రమలు వస్తున్నాయన్నారు.పరిశ్రమలకు భూములుస్తున్న రైతాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి రైతుకు చేరాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి,కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి,మహేశ్వరం తహసీల్దార్ సైదులు,జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ రియాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,ఏనుగు జంగారెడ్డి,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గం మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా సభావత్ కృష్ణ నాయక్,వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,డైరక్టర్లు అంకగల్ల పుష్ప,బొమ్మకూరి ప్రశాంత్ కుమార్,యుగంధర్,అండేకార్ సురేందర్,కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఏం ఏ జావిద్,అల్లే భిక్షపతి,బోధ పాండురంగారెడ్డి,శివ గొల్ల యాదయ్య,కొత్త ధన్ పాల్ రెడ్డి,పిట్టల పాండు డైరక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కచ్చితంగా చెల్లిస్తాం

ఫీజు రీయింబర్స్ మెంట్ పై చాలా స్పష్టంగా చెప్పాం. వినకుండా, చదవకుండా మళ్లీ ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. నోట్ పంపిస్తాను, ఒకసారి చదవాలి. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి వాస్తవాలు చెబుతుంటే దానిని కూడా ఓర్చుకోలేక పోతున్నారు. వైసీపీ హయాంలో రూ. 4,200 కోట్లు బకాయిలు పెట్టారు. అవునో, కాదో చెప్పాలి. వివరాలు పంపిస్తాం. స్కూల్ ఫీజు రీయింబర్స్ మెంట్, పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ వివరాలన్నీ అందులో ఉన్నాయి. 2019లో ఆనాటి ప్రభుత్వం పెట్టిన బకాయిలను 16 నెలల తర్వాత వైసీపీ ప్రభుత్వం చెల్లించింది. కూటమి ప్రభుత్వం వచ్చి 10 నెలలే అయింది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కచ్చితంగా చెల్లిస్తాం. హౌస్ సాక్షిగా హామీ ఇచ్చాను. చర్చలో వైసీపీ సభ్యులు లేకపోతే నేనేం చేయగలను. బీఏసీలో విద్యారంగంపై చర్చ కావాలని అడిగితే ఒప్పుకున్నాం. కానీ ఆ చర్చకు వైసీపీనే లేదు. వాస్తవాలు వినడానికి సిద్ధంగా లేరని మంత్రి విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన వివరాలు పూర్తిగా చదవాలని సూచించారు. విద్యార్థుల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటమాడిందని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. వసతి దీవెన ఏనాడు సక్రమంగా చెల్లించలేదని ఆయన మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ లో ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటును తమ ప్రభుత్వం స్వాగతిస్తోందని మంత్రి నారా లోకేశ్ మండలిలో పేర్కొన్నారు. బడ్జెట్ సెషన్ లో భాగంగా సోమవారం మండలిలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చారు. తమ ప్రభుత్వం గతంలో, ప్రస్తుతం కూడా గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీల ఏర్పాటును ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా తీసుకొచ్చిన యూనివర్సిటీల చట్టం ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుకూలంగా ఉందన్నారు. అయితే, గత ప్రభుత్వం ఈ చట్టానికి పలు సవరణలు చేసి ప్రైవేటు యూనివర్సిటీలను ఏపీకి రాకుండా అడ్డంకులు సృష్టించిందని ఆరోపించారు.ప్రధానంగా కంపల్సరీ జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీస్ నిబంధన తీసుకొచ్చారని చెప్పారు. కనీసం 30 శాతం కోర్సు.. టై అప్ అయిన ఫారిన్ యూనివర్సిటీలో చదవాలని రూల్ పెట్టారు. అయితే, ఇలాంటి ఒప్పందం చేసుకోవాలంటే న్యాక్ అక్రిడేషన్ తప్పనిసరి అని యూజీసీ నిబంధనలు చెబుతున్నాయన్నారు. కనీసం రెండు గ్రాడ్యుయేట్ బ్యాచ్ లన్నా, 6 ఏళ్ల ఎగ్జిస్టెన్సీ ఉండాలని, వెయ్యికి పైగా పబ్లికేషన్స్ చేసుండాలి, క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లో ఇన్ స్టిట్యూషన్స్ కనీసం 3 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ లు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో కనీసం 3 గ్రాడ్యుయేటింగ్ బ్యాచెస్ ఉండాలని యూజీసీ చెబుతోందన్నారు. యూనివర్సిటీల చట్టానికి ఐదేళ్ల పాలనలో ఐదుసార్లు సవరణలు చేసిందన్నారు. దీంతో ఈ చట్టం కాస్తా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనలకు వ్యతిరేకంగా మారిందని మంత్రి వివరించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో చూస్తే ఆంధ్రప్రదేశ్ లో 36.5 శాతంగా ఉందని, పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్రంలో ఈ రేషియో 47 శాతం, కేరళలో 48.3 శాతంగా ఉందని మంత్రి లోకేశ్ వివరించారు. కాగా, యూనివర్సిటీలు నిర్వహించే పరీక్షలకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని వివరించారు.వర్సిటీలు వేటికవే ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల రిక్రూట్ మెంట్ విషయంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గుర్తించినట్లు మంత్రి తెలిపారు. బిట్స్ తో పాటు పలు యూనివర్సిటీలు ఆంధ్ర రాష్ట్రానికి వచ్చేందుకు సుముఖంగా ఉన్నాయని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల, యూనివర్సిటీల చట్టానికి వైసీపీ సర్కారు చేసిన సవరణల వల్ల ప్రైవేటు యూనివర్సిటీలకు అవరోధాలు ఏర్పడుతున్నాయని వివరించారు. వీటిని తొలగించేందుకు యూనివర్సిటీల చట్టానికి మరోమారు సవరణలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి నారా లోకేశ్ మండలిలో పేర్కొన్నారు.

**మంత్రి లోకేశ్ ప్రసంగంలో ముఖ్యాంశాలు..**

2016లో ఆనాటి ప్రభుత్వం ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన కోసం ప్రత్యేక చట్టం తీసుకు వచ్చింది. అందులో భాగంగానే విట్, ఎస్ఆర్ఎం, సెంచూరియన్, క్రియా యూనివర్సిటీ రాష్ట్రానికి వచ్చాయి. విట్, ఎస్ఆర్ఎం అమరావతిలో, సెంచూరియన్ విజయనగరంలో, క్రియా యూనివర్సిటీ నెల్లూరు జిల్లాలో ఏర్పాటయ్యాయి. అభివృద్ధి వికేంద్రీకరణకు ఆనాడు కూడా కట్టుబడి పనిచేశామనేందుకు ఇదొక ఉదాహరణ.ఏపీసెట్ ద్వారా 35శాతం సీట్లు భర్తీ చేయడం జరుగుతుంది. మిగతా 65 శాతం సీట్లు మెరిట్ ప్రకారం భర్తీ చేస్తారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విషయానికి వస్తే అడ్మినిస్ట్రేషన్ పర్పసెస్ కోసం యూనిఫైడ్ యాక్ట్ తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రైవేటు విశ్వవిద్యాలయాల యాక్ట్ ను సమీక్షిస్తున్నాం. యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిబంధనలను సవరించాల్సిన అవసరం ఉంది. దీనిపై పూర్తిస్థాయిలో మేం చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ ల విషయానికి వస్తే.. గవర్నెన్స్ కోసం గ్లోబల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్(గిగ్) ను కేబినెట్ లో ప్రతిపాదించాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో పీహెచ్ డీ విద్యార్థులు చాలా తక్కువగా ఉన్నారు. ఇందుకు పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ ఒక కారణం. దీనిపై అధ్యయనం చేస్తున్నాం. విశాఖలో ఏఐ యూనివర్సిటీ నెలకొల్పుతాం. ప్రభుత్వ వర్సిటీల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ ను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం.గంజాయి, డ్రగ్స్ అణచివేత విషయంలో కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటుంది. ఈగల్ విభాగాన్ని ఏర్పాటుచేసి, సిబ్బందికి అదనంగా 30శాతం జీతాలు ఇస్తూ జీవో జారీచేశాం. ప్రతి యూనివర్సిటీ, స్కూల్స్ లో ఈగల్ కమిటీలు ఏర్పాటుచేసి చైతన్యం తీసుకువస్తాం.చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములుకు బదులు సురవరం ప్రతాప రెడ్డి పేరును పెట్టబోతున్నట్లుగా ప్రకటించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సురవరం ప్రతాప రెడ్డి మార్పు ప్రతిపాదన చేశారని సభలో వెల్లడించారు.తాము పొట్టి శ్రీరాములు త్యాగాలను ఏమాత్రం తక్కువగా చూడటం లేదని తెలిపారు. ఆయన ప్రాణ త్యాగాలను అందరం స్మరించుకోవాలని అన్నారు. రాష్ట్ర పుర్విభజన చట్టం ప్రకారం కొన్ని పాలనాపరమైన నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. తెలుగు వర్సిటీ పేరు మార్పుపై కొందరు అనవసరంగా రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్చడం ఆయన స్థాయిని తగ్గించడం కాదని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని, గోల్కొండ పత్రిక నడపడంతో పాటు 350 మంది కవులను సైతం ప్రోత్సహించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆర్టీసీ పేరు కూడా మార్చుకున్నామని గుర్తు చేశారు. ఒక కులం పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారని.. కులం, వ్యక్తి మీద ప్రేమతో పేరు మారుస్తున్నట్లు కొందరు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. కులం కోసమో కాదని తెలిపారు. కులాల వారీగా విభజించి రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నోళ్లు ఆలోచించి మాట్లాడాలని కామెంట్ చేశారు. పరిపాలనా పరమైన సమస్యల పరిష్కారానికే పేర్ల మార్పు అని అన్నారు. తెలంగాణలో ఉన్న సంస్థలకు తెలంగాణ వ్యక్తుల పేర్లు పెడుతున్నామని.. చర్లపల్లి టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామని.. ఆ విషయంలో బీజేపీ చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అదేవిధంగా బల్కంపేటలోని నేచర్ క్యూర్ ఆసుపత్రికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రోశయ్య పేరు పెడదామని, ఆయన విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని రేవంత్ ప్రస్తావించారు.ప్రముఖ సినీ నటుడు, పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్.నారాయణమూర్తిని సీఎం శాలువాతో సన్మానించారు. అయితే వచ్చే నెలలో గద్దర్ పేరు మీద తెలంగాణ సినీ అవార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గద్దర్ అవార్డుల విధి విధానాలు, నియమ నిబంధనలు, లోగో రూపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ఆర్.నారాయణమూర్తి సలహాదారుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో వీరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.'అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్, ఆయన ప్రభుత్వంలో జరిగిన పాపాల చిట్టా విప్పుతా..19, 20 తేదీల్లో బట్టబయలు చేస్తా. ఇప్పటివరకు చెప్పింది ఇంటర్వెల్ వరకే...అసలు సినిమా ముందుంది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ధనిక రాష్ట్రంగా చేతుల బెడితే పదేళ్లలో రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేశారు. అవినీతికి పాల్పడ్డారు. రూ.లక్ష కోట్లు వెనకేసుకున్నారు. అప్పులకు అసలు, మిత్తీ కలిపి ఏడాదిలో రూ.1.53 లక్షల కోట్లు మా ప్రభుత్వం కట్టింది. ఆ డబ్బే ఉంటే రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యేవి..' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ శివారు శివునిపల్లిలో జరిగిన 'ప్రజాపాలన ప్రగతి బాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# రేవంత్ ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలియదా...

అసెంబ్లీ సమావేశం నుంచి బయటికి వచ్చిన కేటీఆర్.. మీడియా పాయింట్ లో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీ కి పంపే మూటల లెక్కలు చెప్తున్నారని ఎద్దేవా చేశారు.అలాగే ఖర్గే , రాహుల్ , ప్రియాంకగాంధీ , కేసీ వేణుగోపాల్ కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అయ్యారని, అందుకే అసెంబ్లీకి రాలేదని ఆరోపించారు. అంతేగాక బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై బీజేపీ ఎమ్మెల్యే రాజసింగ్ చేసిన కామెంట్స్ ను బీజేపీ నేతలు ఎందుకు ఖండించటం లేదని, రాజాసింగ్ ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అని ఛాలెంజ్ చేశారు. సోషల్ మీడియా అరెస్టుల గురించి మాట్లాడుతూ.. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని, అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలని ప్రశ్నించారు.ఇక రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలియదా అంటూ.. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసని, ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నాడని చెప్పారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా నా దగ్గర ఉన్నాయని, పదేళ్ళు అధికారంలోకి ఉన్న మాకు ఎవరు ఎంటో అన్నీ తెలుసని హాట్ కామెంట్స్ చేశారు. ఇక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ లో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం తీరు అని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఇసుక మాఫియా పై వస్తున్న వార్తల పట్ల ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు చేస్తున్నారని, నీళ్లన్నీ తరలించుకు పోయిన తర్వాత అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తీరిగ్గా టెలిమెట్రీల గురించి మాట్లాడుతున్నది అని ఎద్దేవా చేశారు. అలాగే కృష్ణా , గోదావరి నదుల నుండి వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలవుతున్నా ఒడిసిపట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు.నాలుగున్నర దశాబ్దాల కాంగ్రెస్ పాలన పాపం ఫలితమే తెలంగాణకు కృష్ణా, గోదావరి నదీజలాల్లో నీటి వాటా తేలకపోవడానికి కారణమని సంచలన ఆరోపణలు చేశారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కాళేశ్వరం , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను వడివడిగా పూర్తి చేసి వందల టీఎంసీలు ఒడిసిపట్టేందుకు రిజర్వాయర్లు నిర్మించారని తెలిపారు. కుంగిన కాళేశ్వరం పిల్లర్లను చూపి మరమ్మతులు చేపట్టకుండా నీళ్లను కిందకు వదిలి ఇసుకను దోచుకుంటున్నారు అని ఫైర్ అయ్యారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద 50 టీఎంసీల రిజర్వాయర్లు సిద్దంగా ఉన్నా, నీళ్లు ఎత్తిపోసుకునేందుకు నార్లాపూర్ వద్ద నాలుగు మోటర్లు సిద్ధంగా ఉన్నా టెండర్లు రద్దు చేసి, 15 నెలలుగా పనులను పడావుపెట్టారని తెలిపారు. ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పొలాలను ఎండబెట్టి ఇసుక వ్యాపారం చేస్తున్నది అని, అన్నం పెట్టే అన్నదాతకు సున్నంపెట్టి.. అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలను నిలువునా మోసగిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇసుక మాఫీయాపై వస్తున్న వార్తల పట్ల ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పొలాలను ఎండబెట్టి ఇసుక వ్యాపారం చేస్తుందని దుయ్యబట్టారు. అన్నం పెట్టే అన్నదాతకు సున్నంపెట్టి... అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలను నిలువునా మోసగించిందని కేటీఆర్ మండిపడ్డారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు... నీళ్లన్నీ తరలించుకు పోయిన తర్వాత అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తీరిగ్గా టెలిమెట్రీల గురించి మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలవుతున్నా ఒడిసిపట్టే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని ఫైర్ అయ్యారు. నాలుగున్నర దశాబ్దాల కాంగ్రెస్ పాలన పాపం ఫలితమే తెలంగాణకు కృష్ణా, గోదావరి నదీజలాల్లో నీటి వాటా తేలకపోవడానికి కారణమని సంచలన ఆరోపణ చేశారు. పదేళ్ల పాలనలో కేసీఆర్... కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను వడివడిగా పూర్తి చేసి వందల టీఎంసీలు ఒడిసిపట్టేందుకు రిజర్వాయర్లు నిర్మించారని కొనియాడారు. కుంగిన కాళేశ్వరం పిల్లర్లను చూపి మరమ్మతులు చేపట్టకుండా నీళ్లను కిందకు వదిలి ఇసుకను దోచుకుంటున్నారని మండిపడ్డారు.

# అందులో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా

టెక్నాలజీ, పీ4 వంటి అంశాలను విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచామని తెలిపారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండలాల వారీగా విజన్ ప్రణాళిక సిద్ధమైందని అన్నారు. సచివాలయం యూనిట్ గా తీసుకుని ప్రణాళిక అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు.ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనాలు రూపొందిస్తామని తెలిపారు. ప్రజలే ఆస్తిగా నియోజకవర్గాల ప్రోగ్రెసివ్ విజన్ రూపొందించామని చెప్పారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేలా ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేస్తున్నట్టు వివరించారు. చేపలు ఇవ్వడం కాదు... చేపలు పట్టేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యం, తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రతి కుటుంబానికి నివాస స్థలం, ఇల్లు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యమని అన్నారు. సురక్షిత నీరు, గ్యాస్ కనెక్షన్ ఇలా అన్ని సౌకర్యాలు అందడమే లక్ష్యం అని వివరించారు. రానున్న రోజుల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పత్తి రంగాలు గేమ్ చేంజర్ లా మారతాయని స్పష్టం చేశారు. సంపద సృష్టికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పరిశ్రమలు తీసుకురావడమే బాధ్యతగా ఎమ్మెల్యేలు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వం తరహాలో పరిశ్రమలను తరిమేయొద్దని అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్ లో పెట్టగలిగామని, ఇలాంటి సమయంలో దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రపొందించుకోవాలని పేర్కొన్నారు. 1990లోనే సమైక్యాంధ్ర ప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకొచ్చామని, చెప్పిన దానికంటే ఎక్కవ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందని వెల్లడించారు. ప్రధాని మోదీ వికసిత భారత్-2047ని అమలు చేస్తున్నారని, మనం స్వర్ణాంధ్ర విజన్-2047ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేలను భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లకు రూపకల్పన చేస్తున్నట్టు వివరించారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారడమే లక్ష్యమని, తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేశామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. రాయలసీమ రాళ్ల సీమగా మారిపోతుందనుకున్నారని, కానీ రాయలసీమ రతనాల సీమగా మారడం ఖాయమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో అనంతపురం ఐదోస్థానానికి వచ్చిందని వివరించారు. కేసీఆర్‌ను మార్చురీకి పంపాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్.. ఆ మాటను మార్చి బీఆర్ఎస్ పార్టీని అన్నానని చెప్పడం హాస్యాస్పదమని హరీశ్ అన్నారు. సీఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడమే కాక కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు చూస్తే ఆయన కాంగ్రెస్ ముసుగేసుకున్న బీజేపీ వ్యక్తిని అర్థమైందన్నారు. ప్రతిపక్ష నేత పదవి కోసం కేటీఆర్, హరీశ్ కొట్టుకుంటున్నారని సీఎం చెప్పిన మాటలను కొట్టిపారేశారు. రాష్ట్రానికి శనిలాంటి సీఎం రేవంత్‌రెడ్డిని గద్దె దించేందుకు తాను, కేటీఆర్ పోటీపడి పనిచేస్తామని చెప్పారు. జర్నలిస్టులను పట్టుకొని బట్టలూడదీసి రోడ్డుమీద కొడతామన్న రేవంత్ రెడ్డి భాష జుగుప్సాకరంగా ఉందని అన్నారు. సీఎం భాషను మార్చుకోవాలని హితవు పలికారు. సీఎంకే కాదు ఎదుటివారికి భార్యాబిడ్డలు, కుటుంబాలు ఉంటాయని, తనదాకా వస్తే కానీ సీఎంకు తెలియలేదా? అని ఎద్దేవా చేశారు.

# సహకార బ్యాంకుల్లో అవినీతిపై అచ్చెన్న సమాధానం ఇదీ

దోపిడీ జరిగిందని తెలిపారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన బ్యాంకు ద్వారా దోచేశారన్నారు. ఆప్కాబ్, డీసీసీబీ నుంచి ఆర్గనైజ్‌డ్‌గా జరిగిన కుంభకోణం ఇది అని అన్నారు. పైనుంచి కింది దాకా అధికారంలో ఉన్న వాళ్ళ ఒత్తిడి, పర్యవేక్షణతోనే జరిగిందని తెలిపారు. రైతుల పేరున బోగస్ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. డీసీసీబీ స్థాయిలో త్రీ మ్యాన్ కమిటీ నియమించుకొని అయిదేళ్లలో కాంట్రాక్ట్ బేసిస్‌పై 50 మందిని నియమించుకున్నారని తెలిపారు. వాళ్లకు సంబంధించిన వారు సెంట్రల్ బ్యాంకులో తిష్ట వేసి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కొన్ని బ్రాంచ్‌లపై ఒత్తిడి చేశారన్నారు. రెవెన్యూ అధికారులు, డీసీసీబీ అధికారులు కొల్యూడ్ అయి వందల కోట్లు దోచేశారని మండిపడ్డారు.డ్వాక్రా సంఘాల పేరు మీద 3 మ్యాన్ కమిటీ మేనేజ్మెంట్‌లు ఒత్తిడి చేసి ప్రైవేటు బ్యాంకుల నుంచి సెంట్రల్ బ్యాంకులకే మార్చారన్నారు. రూ.200 కోట్లు ఈ విధంగా తినేశారని.... 2 కోట్ల రూపాయల కింద డ్వాక్రా సంఘాలకు లోన్ ఇచ్చి ప్రభుత్వం మారాక ఆయనే డబ్బులు కడుతున్నారన్నారు. పొన్నూరు బ్రాంచ్‌లో వడ్డీ మాఫీ కింద పడే డబ్బులను రెండు కోట్లు బదిలీ చేసుకొని ఇల్లు కట్టి ఇప్పుడు తిరిగి కడుతున్నారన్నారు. వారు ఇప్పటికీ అదే బ్యాంకుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. గోడౌన్ల పేర్ల మీద ఆప్కాబ్ నుంచి పీఏసీఎస్ సొసైటీలపై ఒత్తిడి చేసి స్మశానాలలో కడుతున్నారని మండిపడ్డారు. లేఅవుట్ సైట్లలో, ట్యాంకు పోరంబోకులపై ఈ గోడౌన్లు కడుతున్నారన్నారు. ఋణం పీఏసీఎస్ సొసైటీ నుంచి తీసుకొని గోడౌన్లను ఎక్కడ బడితే అక్కడ కట్టారన్నారు. సొసైటీ స్థలం కాని దానిలో ఎలా గోడౌన్లు కడతారని ప్రశ్నించారు. గతంలో స్కూళ్ళ స్థలాల్లో సచివాలయాలు ఎలా కడతారని కుల్పుమని హైకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ఆప్కాబ్ ఎండీలు, డీసీసీబి ఛైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు.త్రీ మ్యాన్ కమిటీ వస్తే అడ్డగోలుగా దోచుకోమని చెప్పడం లేదు అనే విషయం గుర్తించాలన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ రిపోర్టు ప్రకారం అమూల్ కోసం జగనన్న పాలవెల్లువ పేరు మీద రూ.11 కోట్లు ఋణాలు, జగనన్న తోడుకు రూ.20 కోట్లు, ఫిష్ ఆంధ్రాకు , వ్యవసాయ పర్మిట్‌లకు ఎలా ఋణాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం మారాక రెండు నెలల వరకూ ఎంక్వైరీ వేయలేదన్నారు. రైతులు సొమ్మును దోచుకొని దిగజారే పరిస్థితికి గత ప్రభుత్వం వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నత సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ చేయించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.2019 నుంచి 24 వరకు డీసీసీబీలో భారీ స్థాయిలో అవినీతి జరిగిన మాట వాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. దీనికి కారణం డీసీసీబీలలో ఓ విధానం లెక్క లేదన్నారు. ఓ జీవో ఇచ్చి సెక్రటరీలు, డీసీసీబీలను అందరిని బదిలీ చేయాలని వెళ్లామన్నారు. హైకోర్టు దాన్నిస్టే చేశారని.. స్టే వెకేట్ చేయించి ముందుకు వెళతామన్నారు. 9 నెలల్లో వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపై వెంటనే యాక్షన్‌కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సభ్యులు చెప్పిన ప్రతీ విషయంపై ఒక ప్రొసీజర్ ప్రకారం ఆఫీసర్లతో ఓ ఎంక్వైరీ వేస్తున్నామని తెలిపారు.

శుభోదయం
బుధవారం -19-మార్చి-2025

# నీరు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది దాన్ని సంరక్షించుకుందాం



(శుభోదయం న్యూస్) : నీరు
నీవు లేనిదే
ఈ భూమియే లేదు!
నీ ఉనికి లేకుంటే
జీవితమంత అగమ్యగోచరం!
ప్రతి రోజు నీతో నీ సహవాసం
నీవు లేనిదే ప్రతి క్షణం ఆరణ్య వాసం
గాలి లేనిపుడైనా జీవించగలం,
కానీ నీరు లేకుండా
ఒక క్షణం కూడా సాధ్యం కాదు,
నీ చినుకే జీవన శక్తి!
పదార్థానికి ఆకారమిచ్చే నీరు,
చాలాకాలం జీవించే గుణం నీదే!
కానీ నీతో ఆటలాడే మనుషుల వల్ల
నీ కన్నీటి కాలమే మొదలైంది!
నీ విలువను గమనిదాం,
నీవు తీర్చే దాహాన్ని గౌరవిద్దాం!
ప్రతి చినుకూ ప్రాణంగా భావిద్దాం,
జీవితాన్ని నీతితో సేద్యముద్దాం!

– జి ఎన్ ఆర్ ప్రసాద్, చైతన్య భారతి సాంకేతిక విజ్ఞాన సంస్థ, హైదరాబాద్.

## పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి

### కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా (శుభోదయం న్యూస్) : రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్యఅనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ముత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట్ల రాజు,మండల నాయకులు ఆవుల పర్వతాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి,నాయకులుజిసుర్వి బాలరాజు,ఓర్స్ తిరుమలయ్య,సుర్వి అశోక్,యువజన నాయకులు ముత్యాల శివ,నోముల వంశీ,చిప్పలపల్లి పరశురాములు, చిప్పలపల్లి కిష్టయ్య, చిప్పలపల్లి ముత్తయ్యతదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంటును మరమ్మత్తు చేయాలి వాటర్ ప్లాంటు ముందు సిపిఎం ధర్నా




యాదాద్రి భువనగిరి జిల్లా (శుభోదయం న్యూస్) రామన్నపేట మండలం : సిరిపురం గ్రామపంచాయతీ పరిధిలో ఏడవ వార్డులో ఉన్న ఉన్న మంచినీటి వాటర్ ప్లాంట్ ను వెంటనే మరమ్మత్తు చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గురి అంజయ్య డిమాండ్ చేశారు. వాటర్ ప్లాంట్ ముందు వార్డు ప్రజలతో ధర్నా నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామ పంచాయతి పరిధిలో ఉన్న వాటర్ ప్లాంట్ రిపేర్ కావడంతో గ్రామ ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇతర వాటర్ ప్లాంట్లల్లో నిత్యం డబ్బులు వెచ్చించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. గ్రామాల్లో పంచాయతీ పాలక వర్గాలు లేక ప్రజా పాలన పడకేసిందని ప్రజల సమస్యలు పట్టించుకునేవారే కరువయ్యారన్నారు. అదే విదంగా వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామాలకు బిటి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్త ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో 23 నుండి జరగబోయే ప్రజా చైతన్య పాదయాత్రలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి,మాజీ ఎంపిటీసీ బడుగు రమేష్,ఏరియా శాఖ కార్యదర్శులు దోమలపల్లి నర్సింహా,మోటే స్వామి,ఎండి అక్బర్,సిల్వరు మురళి,బొడ్డుపల్లి యాదమ్మ,దోమలపల్లి పారిజాత,బాలమ్మ అవనగంటి ధనమ్మ , ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర



యాదాద్రి భువనగిరి జిల్లా శుభోదయం న్యూస్ రామన్నపేట ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని మేడి రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు,క్యా స్ట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చెసి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 రోజున మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉపాధి పొందాలని కోరారు.

## రామన్నపేట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం



యాదాద్రి భువనగిరి జిల్లా శుభోదయం న్యూస్ మార్చి18 రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ బీసీలకు 42% రిజర్వేషన్ తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం పట్ల మరియు రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మన నకిరేకల్ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత వేముల వీరేశం చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్,పూస నరసింహ,గోదాస్ పృథ్వీరాజ్,వనం చంద్రశేఖర్,గుత్త నర్సిరెడ్డి, ఆడపు నర్సిరెడ్డి,గురుకుశివ, మహమ్మద్ నాజర్, మొహమ్మద్ అక్రం,ఆముద లక్ష్మణ్,కోట సుధాకర్, కేశవదాసు వెంకటేశం,కొమ్ము శేఖర్,గొలుసుల ప్రసాద్, బషీర్ దౌల,మార్కెట్ డైరెక్టర్లు వెంకటేశం,సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లింగారెడ్డి,నరసింహ, ఐలయ్య,శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్జానీ,రిజ్వాన్, అజార్,లవణం సాయి, డేవిడ్ శేఖర్ తరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి




బీర్కూరు, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):(ఏ.ఐ.ఎస్.బీ) – (బిసి.వీఎస్) విద్యార్థి సంఘాల నాయకులు బైరాపూర్ రవీందర్ గౌడ్ దత్తు (శుభోదయం న్యూస్) : (ఎంఈఓ) నగేష్ రావు గారికి వినతి పత్రం అందజేత: టెన్త్ పరీక్షలు పకడ్బందీగా మాల్ ప్రాక్టీస్ కు తవివ్వకుండా చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించాలని (ఏ.ఐ.ఎస్.బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ (బిసి. వి. ఎస్) బీసీ విద్యార్థి సంఘాం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు ఆధ్వర్యంలో బాన్సువాడ (ఎంఈఓ) మండల విద్యాధి కారి నాగేష్ రావు గారికి వినతిపత్రం అందచేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21 తేది నుంచి జరగబోయే టెన్త్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని విద్యార్థులకు వారి పరీక్ష కేంద్రాలలో తగిన మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు. పరీక్ష కేంద్రాలలో వేసవి కాలం దృష్ట్యా మంచి నీళ్ల సౌకర్యం కల్పించాలని వారు అన్నారు. ప్రతి తరగతి గదిలో ఫ్యాన్స్ ఉండే విదంగా చూడాలని వారు పేర్కొన్నారు. పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి పరీక్ష కేంద్రలో ఏలాంటి అవంతరాలు జరగకుండా చూడాలని వారు మండల విద్యాధికారికి కోరారు...

## బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థులను ప్రజా ప్రతినిధులుగా గెలిపించాలి,పాలడుగు భాస్కర్ఎండి. జహంగీర్సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, ఎండి. జహంగీర్ లు అన్నారు. ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి చేపట్టిన ఓటర్ చేతన్యం పై ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా మండలంలో పులిగిల్ల, తుర్కపల్లి, పొద్దుటూరు,సుంకిశాల గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, ఎండి. జహంగీర్ లు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో ధరల పెరుగుదలతో దేశ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు మరోవైపు దేశంలో నిరుద్యోగం పెరిగి ప్రజలు కనీసం మూడు పూటల తిండి తినలేని పరిస్థితులు వీరి పాలనలో దాపురించాయని అన్నారు,దేశంలో సంపన్నులకు భారీ రాయితీలు కల్పిస్తూ పేదలపై విపరీతమైన పన్నులు వేస్తుందన్నారు పేదలకు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందన్నారు మహిళలకు 2500 రూపాయలు ఏమయ్యాయని ప్రశ్నించారు రైతులకు మద్దత్తు ధర ఇవ్వడంలో విఫలమయ్యారని కమ్యూనిస్టుల పాలనలో ఉన్న కేరళలో రైతులకు మద్దతుతో కూడిన ధరను ఇస్తున్నారని రైతుల ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా కేరళ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే సిపిఎం నాయకులను ఎన్నుకోవాలని గతంలో సిపిఎంప్రజాప్రతినిధుల పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన వారు అందుబాటులో ఉన్నారని అందుకే ప్రజల కష్ట సుఖాలలో అందుబాటులో ఉంటూ ప్రజలను అంటిపెట్టుకునే ప్రజా నాయకులను ఎన్నుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వందల కోట్ల రూపాయల్ని ఖర్చుపెట్టి ప్రజాసేవ పేరుతో కొంతమంది రాజకీయాలు చేయడానికి ముందుకు వస్తున్నారని డబ్బు,మద్యం, రాజకీయాలను తిరస్కరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారు గోవర్ధన్,జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా కమిటి సభ్యులు గణపతి రెడ్డి, గడ్డం వెంకటేష్,మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి,మండల కమిటి సభ్యులు దుబ్బ లింగం, భూమి మాదవి,కవిడే సురేష్,శాఖ కార్యదర్శులు బుగ్గ చంద్రమౌళి,పలుసం స్వామి, శాఖ సహాయ కార్యదర్శులు వేముల నాగరాజు,తుమ్మల నర్సిరెడ్డి, పెద్దబోయిన నర్సింహా,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసిలు, బుగ్గ ఐలయ్య, సల్ల నర్సమ్మ ఐలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో నష్టపోయిన గొర్రెల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామానికి చెందిన పాక రామచందర్ గొర్ర దొడ్లోకి సోమవారం అర్ధరాత్రి సమయంలో కుక్కలు చొరబడి దాడి చేసి 14 గోర్లను కొరికి చంపేయడం జరిగింది. గొర్ల కాపరి పాక రామచందర్1,50,000/ఒక లక్ష యాభై వేల వరకు నష్టపోయిందని జి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షుడు దయాల నరసింహ మండల కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి మాట్లాడుతూ కుక్కల దాడిలో గొర్ల కాపర్లు అనేక గ్రామాలలో లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని ఎండనక వన అనక 24 గంటలు సేవ చేస్తూ కుటుంబమంతా గొర్ల మేకల మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఆగమైపోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కుక్కలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం గొర్లకు మేకలకు ప్రమాదవశాత్తు ఇన్సూరెన్స్ సౌకర్యము కల్పించాలని నరసింహ అన్నారు. కావున ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి నష్టపోయిన గొర్ల కాపరుల కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ



శుభోదయం న్యూస్, సంగెం: మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా సంగెం మండల తహసీల్దార్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్ష నేటికీ 7 వ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ హాజరై దీక్ష ప్రారంభించి మాట్లాడుతూ మాలల కుట్రలు వర్గీకరణపై ఎత్తులు చివరి క్షణం వరకు కూడా అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మాదిగలంతా వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు పోరాటం చేయాలి పైకి ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడుతున్నట్టు కనిపిస్తున్న లోపల ఎస్సీ వర్గీకరణ ఆపాలనే డిమాండ్ ప్రధానంగా మాలలకు ఉన్నది. ఎస్సీ కులాల జనాభా మళ్ళీ గణన చేయాలని ఏకసభ్య కమిషన్ నివేదిక అమలు చేయొద్దని ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా లేదు రాజ్యాంగ విరుద్ధమని కమిషన్ను రద్దు చేయాలని అంతిమంగా వర్గీకరణ ఆపాలని మాలల ప్రజాప్రతినిధులు మాల నాయకులు డిమాండ్ చేస్తూ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతున్నారు వీళ్ళ ఒత్తిడి వల్లే ఇన్ని రోజులుగా జాప్యం జరిగింది వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ ఉద్యోగాల భర్తీ పూర్తి చేస్తున్నారు కనుక ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంతవరకు యుద్ధంలో ఉండాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ మీద ఉన్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరు రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు గాలి రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎల్గూర్ రంగంపేట గ్రామ అధ్యక్షులు ఇమ్మడి అఖిల్ మాదిగ చాతాళ్ళ చరణ్ మాదిగ ఇమ్మడి రాజశేఖర్ మాదిగ గుండు రవీందర్ మున్నూరు కాపు వేల్పుల ఎల్లయ్య మాదిగ వేల్పుల నరసయ్య మాదిగ కలకోట్ల ప్రతాప్ మాదిగ గుండెటి రాజకుమార్ మాదిగ వరకాల చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



శుభోదయం న్యూస్ పర్వతగిరి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో సంక్షేమ పథకాన్ని ఆరంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని స్వయం ఉపాధి పొందుటకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రాయితీ రుణాలు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెల్లిందన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడం ఖాయమని, ఈ పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, జూలపెల్లి సురేందర్ రావు, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, బోట్ల వీరస్వామి, ఎండి సర్వర్, సుల్తానా, రావుల రాజు, మోహన్, బోట్ల వెంకన్న, ముక్కెర సుధాకర్, వంగ సాయి, రంజిత్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశాల మేరకు మహిళలకు ఒక్కరోజు శిక్షణ



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశాల మేరకు మహిళలకు ఒకరోజు శిక్షణ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చుకోమల ఈరోజు పరకాల లో తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ గార్ల ఆదేశాల మేరకు తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళలకు ఒక్కరోజు నాయకత్వ శిక్షణ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో, ప్రభుత్వ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఈరోజు సభ్యత్వం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తెలంగాణలో ఏదైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన,గెలిచిన అలాగే 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు గల మహిళలు రాజకీయ పట్ల ఆసక్తి ఉన్నవారిని తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఒక్కరోజు మిమ్మల్ని సత్కరిస్తుంది మరియు నాయకత్వ శిక్షణ ఇస్తుంది కాబట్టి మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం తీసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొచ్చు అనంతరావు, రెండవ వార్డ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బొచ్చు జెమిని, ఇందిరమ్మ కమిటీ మెంబర్ బొచ్చు అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరుక చరణ్, బొచ్చు మౌనిక, బొచ్చు కవిత, బొచ్చు భద్ర, బొచ్చు శారద, బొచ్చు దశకోటి, రాహుల్, రాంబాబు, వెన్నెల, గుర్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ



మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):వేములపల్లి రాజు ఆదేశాల మేరకుఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థులకి అందిస్తున్న మంగళవారం రోజు కన్నాయిగూడెం మండలంలో ముప్పనపల్లి గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో పదవ తరగతి పిల్లలకు ప్యాడ్స్ పెన్నులు స్కేలు పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగింది కన్నాయిగూడెం మండల్ యువ నాయకుడు దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో చదువుతున్న టెన్త్ క్లాస్ పిల్లలకు ప్యాడ్స్ పెన్నులుస్కేలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయికి రావాలని ఆయన మాట్లాడుతూ అదే విధంగా మంచి జిపిఎస్ సాధించి మన కన్నాయిగూడెం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ స్కూలు పేరు కూడా తీసుకురావాలని మాట్లాడారు అదేవిధంగా మీరున్నత స్థాయికి ఎదగాలని మా వంతు సాయం చేస్తామని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిల్ల ప్రశాంత్ దుర్గ మహేందర్ జనగాం కిరణ్ జనగాం శనేస్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా మసీదుకు వాటర్ ఫిల్టర్ ఏర్పాటుచేసిన :- గ్రామపంచాయతీ సర్పంచ్ నేత్రావతి.



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) మండల పరిధిలోని సిరివరం గ్రామం నందు జామియా మసీద్ లో రంజాన్ మాసంలో మైనార్టీ సోదరులకు తాగడానికి మంచినీటి సౌకర్యం కొరకు వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్ నేత్రావతి . సర్పంచ్ నేత్రావతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో మైనార్టీ సోదరులకు తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసినందున మైనార్టీ సోదరులందరూ గ్రామ సర్పంచ్ నేత్రావతి కు ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

## కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్)- పత్రికలో వచ్చిన ప్రకారంగా తాను మాట్లాడడం జరిగింది ఎవరిని కించపరిచే విధంగా తాను ఎప్పుడు మాట్లాడలేదు గిరిజన ఆదివాసీ బిడ్డల పై తనకు ఎంతో గౌరవం ఉంటుంది నేను కూడా గిరిజన బిడ్డనే తాను అందరి కోసం ఆలోచిస్తారు అందరికి న్యాయం చేయాలనే తపన తనలో ఎప్పుడికి ఉంటుంది,మల్లంపెల్లి ని మండలం చేసింది బిఆర్ ఎస్ పార్టీ అన్ని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయించడం కోసం ప్రజల తరుపున పోరాడుతూనే ఉంటాము.కాకులమర్రి లక్ష్మణ్ పై ఇసుక క్వారీ ప్రస్థానం తీస్కారవడం సిగ్గుచేటు 2010 లో అప్పుడు టిడిపిలో పని చేసి ఇప్పుడున మంత్రి ఉన్నారని మర్చిపోయారఏంది,ములుగు జిల్లా గా చేసింది బిఆర్ఎస్ పార్టీ.ములుగు జిల్లాకు మెడికల్ కాలేజీ ఇచ్చింది బిఆర్ఎస్ పార్టీ.ములుగు జిల్లా కేంద్రలో హాస్పిటల్ కట్టించింది బిఆర్ఎస్ పార్టీ.మల్లంపెల్లి ని మండలం గా ప్రకటించింది బిఆర్ఎస్ పార్టీ.ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలప్రజల పక్షాన ప్రశ్నింతూనే ఉన్నాము, పోరాటాలు బిఆర్ఎస్ పార్టీ కి కొత్త కాదు, బెదిరింపులతో ప్రజల గొంతు నొక్కలేరు అని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు.ఈ కార్యక్రమం తమతో పాటు గుండారపు రాజు గంగపుత్ర , నేరేలా శ్రీకాంత్, శ్రీను రెడ్డి , విక్రమ్ యాదవ్ , నాగార్జున రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నూతన తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

## బిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగళవారం రోజు మండల అధ్యక్షుడు దుండగుల మల్లయ్య ఆధ్వర్యంలో నూతన తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వారు మండల ప్రధాన కార్యదర్శి పొగు నగేష్ మరియు మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ జజా చంద్రం మరియు గంగారాం గ్రామ కమిటీ అధ్యక్షుడు అలం విక్రం మరియు మహిళా అధ్యక్షురాలు నాగమ్మ మరియు ఉపాధ్యక్షులు దుర్గం నవీన్ మరియు రాష్ట్ర నాయకులు కొత్తూరు రోహిత్ మరియు శోబాన్ మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడుతుమ్మల రాజేందర్ ముదిరాజ్పాల్గొనడం జరిగింది

## మానవత్వానికి హద్దులు లేవు

మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం మల్లూరు గ్రామ



నివాసి అయిన ఏడు నూతుల ఈశ్వర్ శర్మ శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ స్థాపించి ఎంతోమందికి సేవలు అందించారు.. తన పరిసర ప్రాంత ప్రజలకే కాకుండా ఎక్కడ సమస్య ఉన్న ఎవరు ఆపదలో ఉన్న తమవంతుగా సహాయం చేసి మానవత్వానికి హద్దులు లేవని వెలిగెత్తి చాటుతున్నారుమనిషిని మనిషిని అనేక విషయాలు సామాజికంగా విడదీసిన వాటన్నిటినీ దాటుకొని మానవత్వం మనిషిని మనిషిని నిత్యం కలుపుతూనే ఉంది, కల్మషం లేని ప్రేమను పరులపై చూపాలని నేర్పిస్తూనే ఉంది తనలో మానవత్వానికి ఎటువంటి హద్దులు లేవని ఈశ్వర్ శర్మ ఓ సహాయం అందించడం ద్వారా నిరూపించారు అది కాత్రపల్లి గ్రామం శాయంపేట మండలం, భూపాల్ పల్లి జిల్లాకు చెందిన గడ్డం సుదర్శన్ ఇటీవల మరణించగా అతని కుటుంబం కడుపేదరికం లో ఉన్న సంగతి తెలుసుకొని వారికి ట్రస్టు పరంగా సహాయం అందించడానికి ముందడుగు వేసి 50 కేజీల బియ్యం దశదిశ కర్మలకు వారి కుటుంబానికి సహాయంగా పంపించి సహాయానికి సరిహద్దులు లేవని నిరూపించారు, శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ శర్మ సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు..ఈ కార్యక్రమంలో కాత్రపల్లి గ్రామవాసులు పాల్గొన్నారు..

## ఇసుక ర్యాంపు రోడ్డు దుమ్ము లేగుస్తున్న గాని తడపడం లేదు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): మంగపేట మండలం లోని రాజపేట కత్తిగూడెం ర్యాంపు రోడ్డు దుమ్ము లేస్తున్న గాని గత నెల రోజులుగా తడపకపోవడం వల్ల పరిసర ప్రాంత ప్రజలు ఆ దుమ్ము వల్ల ఇబ్బంది పడుతూ అనారోగ్య పాలవుతున్నారు ర్యాంపు నిర్వాహకులు తక్షణమే ర్యాంపు రోడ్డును ప్రతిరోజు తడిపించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కర్రి శ్యాంబాబు డిమాండ్ చేశారు

## బొంతపల్లి వీరభద్ర స్వామి జాతర ప్రారంభోత్సవం


## 19న మొదలుకొని 27వరకు బ్రహ్మోత్సవాలు

### ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, సిబ్బంది ధర్మకర్తల ఆధ్వర్యంలో


### 900 ఏళ్లనాటి చరిత్ర బొంతపల్లి పుణ్యక్షేత్రం

### ప్రత్యేకంగా ఏడు శ్రీ చక్రాలు కలిగిన స్వయంభు క్షేత్రం



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలు మున్సిపల్ పరిధిలో గల బొంతపల్లి శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీ నుండి 27వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ఆలయం స్వయంభు క్షేత్రంగా 900 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి క్షేత్రం తెలంగాణలోని ఎక్కడలేని ఏడు శ్రీ చక్రాలు కలిగిన పుణ్యక్షేత్రంగా ఈ ఆలయం రూపుదిద్దుతుందని స్వామి వారు స్వయంభు పుట్టలో వెలిసినట్టుగా కోరిన కోరికలు తీర్చే బొంతపల్లి ఆలయంగా పేరుగాంచిందని ఆలయ సిబ్బంది అర్చకులు ధర్మకర్తలు తెలియజేశారు. ఈనెల 19న ఉదయం నుంచి రాత్రి వరకు పూజా కార్యక్రమాలతో పాటు నందిశ్వర వాహన సేవ, 20న అశ్వవాహన సేవ, 21న హంస వాహన సేవ, 22న బృంగేశ్వర వాహన సేవ, 23న పొన్నవాహన సేవ అగ్నిగుండాలు, 24న సాయంత్రం బండ్లు తిరుగుట గజవాహన సేవ అమ్మవారికి ఎదురుకోళ్లతో పాటు కళ్యాణోత్సవం, 25న రథోత్సవం, 26న నాకబలి 27న ఏకాంత సేవ డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వారు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.ఆలయానికి బస్సు సౌకర్యం:- హైదరాబాద్ బాలానగర్ ప్రాంతాల నుండి రావాలనుకున్న వారికి నేరుగా మెదక్, బోధన్, బాన్సువాడ, జీడిమెట్ల డిపోలకు చెందిన బస్సులు వయా నర్సాపూర్ పోయే బస్సులలో వచ్చి బొంతపల్లి కమాన్ వద్ద దిగాలి. గజ్వేల్, సంగారెడ్డి, ఎల్లారెడ్డి నుండి వచ్చే వారికి నర్సాపూర్ మీదుగా వచ్చి బొంతపల్లి కమాన్ వద్దకు,



సంగారెడ్డి పటాన్ చెరు నుండి రావాలనుకున్నవారు కొడకంచి, శివనగర్, జిన్నారం మీదుగా ఆలయానికి బస్సు సౌకర్యం కలదు.దేవాలయానికి బొంతపల్లి కమాన్ నుండి చాలా ఆటోలు ఉంటాయని ఆలయ సిబ్బంది పేర్కొన్నారు.భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు: ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి.."బొంతపల్లి ఆలయ ప్రత్యేకత దృష్టినంతరం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్నారని ఆలయ కమిటీ అంచన వేసి ప్రతి ఒక్కరికి సౌకర్యంగా ఉండేటట్లు భారీ భద్రత మంచినీరు అన్నదాన, బస్సు మార్గాలు, పార్కింగ్ స్థలాలు, రాత్రి జాగరణ సమయాలలో భక్తులకు ఎటువంటి అపాయం కలగకుండా పోలీస్ సిబ్బందితో భారీ భద్రతను కల్పిస్తున్నట్లు, ఆరోగ్య శాఖ, మున్సిపల్ సిబ్బంది ఆలయ పరిశుభ్రతను ఉంచుతూ ఈసారి బొంతపల్లి క్షేత్రం ప్రత్యేక శోభను సంతరించుకుంటుందని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, కార్య నిర్వహణ అధికారి ఉప్పలపాటి శశిధర్ ఆలయ అర్చక సిబ్బంది ధర్మకర్తలు తదితరులు పాల్గొని తెలియజేశారు.

## తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ హర్షించదగ్గ విషయం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ నేడు బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా రాహుల్ గాంధీకి,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి,పొంగులేటి శ్రీనివాసరెడ్డికి భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య కి,భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస రావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇది రాష్ట్రంలో దేశవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని సాధించేందుకు పోరాటం చేస్తున్న అన్ని బీసీ సంఘాల సమిష్టి విజయమని, బీసీల హక్కుల కోసం కృషి చేస్తున్న వారందరికీ ఇది గర్వకారణం అని అన్నారు. ఈ బిల్లు ద్వారా స్థానిక సంస్థలు, విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కలగనుండటం ఒక చారిత్రక ముందడుగు అని, ఇది దేశవ్యాప్తంగా బీసీ సామాజిక న్యాయ ఉద్యమానికి బలాన్ని చేకూర్చే మైలురాయిగా నిలుస్తుంది అని పరిమి శ్రీనివాసరావు అన్నారు.

## డిజిల్ అయిపోయి ఆగినా ఆర్టీసీ బస్సులు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ సంఘటన జరగడం శోచనీయం బస్సులపై ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ కరువు వికారాబాద్ జిల్లా కేంద్రంలో డిజిల్ లేక బస్సులు ఆగిపోయిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకోవడం సోంచనీయమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ నుండి పరిగి వెళ్లే రూట్ బస్సులలో కలెక్టర్ కార్యాలయ సమీపంలో బస్సులు డీజిల్ లేక ఆగిపోయాయని పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారుల వికారాబాద్ కేంద్రంలోనే ఉన్న కానీ బస్సులలో డీజిల్ అయిపోవడం విడ్డూరకరమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. డీజిల్ అయిపోవటముతో బస్సు డ్రైవర్ వేరే బస్సులో వెళ్లండి అని చెప్పడం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు ఆర్టీసీ బస్సులు ఆర్టీసీ డిపో నుండి బయలుదేరేటప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకుండా ఈ విధంగా బయటికి బస్సులను పంపియడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులో కనీసం డీజిల్ కూడా చూసుకోకుండా బస్సులు నడిపిస్తున్నారంటే ఆర్టీసీ అధికారుల పనితీరు ఎలా ఉందో దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుందని ప్రయాణికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ సిబ్బందిపై సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఇలాంటి సంఘటనలు ఒప్పునారావృతం కాకుండా చూడాలని ప్రయాణికులు కోరారు.

## బిఆర్ఎస్ నాయకుల గోదావరి గోస పాదయాత్ర కేసీఆర్ మెప్పు

## కోసమే తప్ప పాదయాత్ర తో ప్రజలకు ఏలాంటి ఉపయోగం లేదు.

### టి.ఆర్.ఎస్(డి) నాయకులు, తోడేటి శంకర్ గౌడ్, డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిన్న చేపట్టిన గోదావరి గోస పాదయాత్ర గోదావరి నది నుండి కేసీఆర్ ఫామ్హౌస్ ఎర్రవల్లి వరకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ చేపడుతున్న పాదయాత్రను మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి వద్దకు చేరుకొని వినతిపత్రం సమర్పించడం ఏమాత్రం సరైనది. కాదని టిఆర్ఎస్ డి పార్టీ పక్షాన బిఆర్ఎస్ పార్టీ నాయకుల తీరుపై విమర్శిస్తున్నాను. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ఇరువురు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరికీ నీటి అవసరాలు తీరాలని ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసమే మీరు పాదయాత్ర చేపడితే రామగుండం నియోజకవర్గం లో నీళ్లు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఈ యొక్క పాదయాత్రను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సమస్య తెలిసే విధంగా పాద యాత్రను చేపట్టాలే తప్ప ప్రతిపక్ష నాయకుడైన మీ పార్టీకి చెందిన నాయకుడు కేసీఆర్ గారికి వినతి పత్రం ఇచ్చి సమస్య చెబితే ఏం లాభం అని పాదయాత్ర చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నిస్తున్నాము.రామగుండం నియోజకవర్గంలో ప్రజలను గందరగోళా రీతిలో పడే విధంగా డైవర్ట్ రాజకీయాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డి పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, పార్టీ యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్, పార్టీ కార్పొరేషన్ ఏరియా అధ్యక్షులు నీలం, బిక్షపతి, తోడేటి స్వరూప, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శనిగరపు శివకృష్ణ, తదితరులు ఉన్నారు.



## దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది

## ఎక్కడ లేని విధంగా కులగణన చేపట్టాము

## అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) దేశవ్యాప్తంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఈ మేరకు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పారదర్శకంగా కుల గణన చేపట్టారని అన్నారు.ఇదే క్రమంలో ఈరోజు అన్ని పార్టీల నిర్ణయం మేరకు అసెంబ్లీలో కులగణనపై క్యాబినెట్ ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు.ఇదే క్రమంలో ఈరోజు దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో కులగణనపై ప్రత్యేక నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు.తెలంగాణ ఈరోజు దేశానికి రోల్ మోడల్ గా ఉందన్నారు.కుల గణన విషయంలో అసెంబ్లీ తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.ఇదే క్రమంలో దీనిని ఢిల్లీ పెద్దల అంగీకారంతో ముందుకు వెళ్లాలన్నారు.

## ఈశ్వర కృప వృద్ధుల

## ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) స్థానిక వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సిబ్బందితో వచ్చి సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమ నిర్వహణ సమస్యల గురించి చర్చించి ఆశ్రమ అభివృద్ధికి తాను సహకారాన్ని అందించగలమని పేర్కొన్నారు ఆశ్రమ నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహణ తీరును అభినందించిన కలెక్టర్ ఆశ్రమ లబ్ధి దారుల సంఖ్యను 25 నుండి 50 కి పెంచాలని సూచించారు ఈ ఆశ్రమ జిల్లాకే ఆదర్శంగా ఉందని కొనియాడారు. ఆశ్రమానికి అవసరం అయిన మినీ సోలార్ ప్లాంట్ తో పాటు తాత్కాలికంగా అనారోగ్యానికి గురైన వృద్ధులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయగలమని. ఆర్వో ప్లాంట్లను అంబులెన్స్ ను ప్రభుత్వం నుండి ఇప్పించగలనని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు, సిడిపిఓ అలేఖ్య పటేల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, సీనియర్ సిటిజన్స్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పిటి స్వామి, డైరెక్టర్లు గంట సత్తయ్య, సుంక లింగమూర్తి, బట్టల వెంకటయ్య, ఆంకిరెడ్డి రామచంద్రారావు, జాక సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాసరావు, ఆశ్రమ ఉద్యోగులు డాక్టర్ ఆనంద్ బాబు, రమాదేవి, డి డబ్ల్యూ ఓ శాఖ ఉద్యోగులు ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజవర్గ అధ్యక్షుడు నాజీముద్దీన్ ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ హాజరు కావడం జరిగింది. యూత్ కాంగ్రెస్ నాయకుడు మరియు కార్పోరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో రాష్ట్రప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ,యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు.జూన్ 2 వ తేదీన 5లక్షల మందిలబ్దిదారులను ప్రకటిస్తారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీనిరుద్యోగ యువతీయువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు.నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలి. పారదర్శకంగా ఉండాలి. అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించి అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహిస్తారు. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించవచ్చు.ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఈ అవకాశాన్ని రామగుండం నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ తరపున కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పరపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్,దిటి బాలరాజ్ కుమార్, ముస్తఫా,నాయిని ఓదెలు,గట్ల రమేష్,కొప్పుల శంకర్,బొమ్మక రాజేష్,చుకల శ్రీనివాస్,దాసరి సాంబమూర్తి, ధూళికట్ట సతీష్, కాజా నజీముద్దిన,కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి డిఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్ శ్రీనివాస్ రావు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డిఎస్పి గా ఎస్ శ్రీనివాస్ రావు నియమితులయ్యారు అయ్యారు ఎల్లారెడ్డి డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టాడు ఇంతవరకు ఇక్కడ డీఎస్పీగా పనిచేసిన శ్రీనివాస్ బదిలీ అయినా విషయం తెలిసింది గతంలో కామారెడ్డి బాన్సువాడ నిజాంబాద్ ఒకటో టౌన్ ఎస్ హెచ్ ఓ గా బోధన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేశారు అనంతరం ఎల్లారెడ్డి డిఎస్పీగా శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరించారు ఈయన ఉమ్మడి కామారెడ్డినిజాంబాద్ జిల్లాలో పనిచేసిన అనుభవం ఉండడంతో ఉమ్మడి జిల్లాలోని ఎల్లారెడ్డి డీఎస్పీగా ఆయన సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు

## రైతు సంఘం అధ్యక్షుడు సదానంద రెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు మెదక్ ఎంపీ రఘు నందన్ రావు



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్) సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్యారానగర్ డంప్‌యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలవడానికి వెళ్లిన గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళి యాదవ్, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ తదితరులు సదానంద రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళ రైతు కూలీలతో కలసి వరి నాటు వేసి వ్యవసాయం గురించి అడిగి తెలుసుకున్న...

మక్కాన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు శ్రీమతి మనాలి ఠాకూర్

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు






రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి(శుభోదయం న్యూస్) : పాలకుర్తి మండలం:పుట్నూరు గ్రామంలో వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న తరుణంలో పాలకుర్తి గ్రామ వ్యవసాయ కూలీలతో కలిసి వరి నాటు వేస్తూ, వ్యవసాయం గురించి వారిని అడిగి తెలుసుకుంటూ , ఈ పంట కాలంలో వరి దిగుబడి అత్యధికంగా వచ్చేలా కష్టపడి వరి దిగుబడి తీసుకుని రావాలని ఆ వ్యవసాయ రైతులకు సూచనలు చేశారు.ఈ యసంగి పంట లో కూడా రైతులు పండించిన సన్నాలకు బోనస్ ఈ ప్రభుత్వం ఇవ్వనుంది. అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలం సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మూడోసారిగా మొన్ననే చెక్కులను పంపిణీ జరిగింది అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆరు గ్యారంటీ లను దశల వారిగా అమలు చేయడం జరిగింది. త్వరలోనే రామగుండం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రారంభిస్తామని తెలిపారు. తెలిపారు వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గానికి 14 వేల ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్లను అలాగే వివిధ సంక్షేమ పథకాలను అందచేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు కోసం కానీ బిల్లుల కోసం కానీ దళారులను ఆశ్రయించవద్దని ఎవరికి కూడా నయా పైసా ఇవ్వద్దని రాజ్ ఠాకూర్ అన్నారని సూచించారు. లబ్ధిదారులకు పట్ల పూర్తి పారదర్శకంగా అవినీతి లేకుండా ప్రభుత్వ అధికారులను వివరిస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కల పల్లి సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, జయ్యారం మాజీ ఎంపిటిసి రమేష్, గుడ్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు తోట ప్రశాంత్ నాయకులు శ్రావణ్, శ్రీకాంత్ ,రాజు,అంజి,సాయి, మల్లేష్,మహిళ రైతు కూలీలు తదితరులు ఉన్నారు.

## నేత్రపర్వంగా శ్రీవారి కల్యాణం



రెంటచింతల,మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : రెంటంతలలోని సుబ్బన్నతోట ప్రాంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో శోభిల్లింది. భక్తి భావం వెల్లివిరిసింది. శ్రీవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించి భక్తులు అనందపరశులయ్యారు. వెంకటేశ్వర స్వామి 21వ వార్షికోత్సవ కళ్యాణ వేడుకల్లో భాగంగా మంగళవారం అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన శ్రీవారి కల్యాణానికి భక్తులు విశేషంగా తరలివచ్చి వివాహ వేడుకను తిలకించి పరవశించారు. ముత్యాల తలంబ్రాలు,వేద పండితుల మంత్రోచ్ఛారణలు, విశేషాలంకరణలు, గోవింద నామస్మరణలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ యాజ్ఞిక స్వామి జిగురు చంద్రశేఖరశర్మ చేతుల మీదుగా స్వామివారిచే మంగళ సూత్రధారణ చేయించి కల్యాణ క్రతువును శాస్త్రోంక్తంగా జరిపారు. కల్యాణానికి ముందు ఆలయ అర్చకులు ఓరుగంటి మారుతీ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ, పుష్పాభిషేకం, సహస్రనామార్చన, సుదర్శన హెూమం, స్వామివారికి అమ్మవార్లకు ఎదురుకోల ఉత్సవం నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొనగా అర్చకులు శాస్త్రోక్తంగా శ్రీవారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన లడ్డూ పాటలో భక్తుడు శ్రీనివాసరెడ్డి(అన్నదాత సీడ్స్) శ్రీవారి లడ్డూ దక్కించుకుని భక్తిభావం చాటుకున్నాడు. రాత్రి పురవీధుల్లో పెండ్లి కుమారుడైన శ్రీవారిని దేవేరులతో పల్లకిలో ఊరేగించి భక్తులు గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీవారి వార్షిక కల్యాణ వేడుక సందర్భంగా ఆలయం విద్యుత్ దీప కాంతులతో శోభిల్లింది. వార్షిక కల్యాణ ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కమిటీ ఛైర్మన్ నాళం బాబు పర్యవేక్షించారు.

## పోలీస్ అభ్యర్థులకు మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలి: డివైఎఫ్ఐ




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): కోర్టులో ఉన్న హియరింగ్ కేసుని వేగంగా పరిష్కరించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్ ఎగ్జామ్ నిర్వహించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులతో మంగళవారం నాడు డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ లు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం హాయంలో పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ 2022 నవంబర్ 28న విడుదల చేశారు. 2023లో జనవరి 22న ప్రిలిమ్స్ పరీక్షకు 4,592 మంది హాజరయ్యారు అయితే ప్రిలిమ్స్ పరీక్షలో 95208 మంది అర్హత సాధించారు. 2024 డిసెంబర్ 1 నుండి 85 వరకు ఈవెంట్స్ జరిగాయి. మెయిన్ ఎక్సమ్ నిర్వహించడానికి ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సమాధానం లేదు. అయితే యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు తప్ప, ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్న నిరుద్యోగులు గురించి ఆలోచించే పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వానికి లేదని వారు అన్నారు.అయితే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యర్థులను రెడ్ బుక్ లో తన రాసుకునేటువంటి మాత్రమే అమలు చేస్తున్నారు తప్ప,నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను విస్మరించారని వారన్నారు. దాదాపుగా ఆరు సంవత్సరాల నుంచి నిరుద్యోగులు ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఒకవైపు కోచింగ్ సెంటర్లో వేలకు వేలకు ఫీజులు కడుతూ ఇబ్బంది పడుతూ ఉంటే ఈ ప్రభుత్వం మెయిన్ ఎగ్జామ్స్ నిర్వహించడానికి నిరుద్యోగులను ఎందుకు ఇబ్బందికి గురిచేస్తుందో మరి అర్థం కావడం లేదని అన్నారు. కానిస్టేబుల్ ఎగ్జామ్ కోసం ఎదురు చూస్తూ అభ్యర్థుల నిరాశ చెందుతుంటే ఈ ప్రభుత్వానికి పట్టదాని వారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలని తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను సమీకరించి చలో విజయవాడ కార్యక్రమానికి పిలిపి ఇవ్వడానికైనా మేము సిద్ధంగా ఉన్నామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు 50 మంది పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ గారికి డివైఎఫ్ఐ నాయకులు మరియు పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు కలిసి వినతి పత్రం ఇచ్చారు.

## అన్న క్యాంటీన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నిరుపేదల ఆకలి తీర్చి పేద ప్రజలకు అండగా వుండే అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సముదాయంలో నున్న అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆహార పదార్థాలు ఇస్తున్నారా లేదా, ఉదయం అల్పాహారానికి ఎంత మంది వస్తున్నారు, మధ్యాహ్న, రాత్రి భోజనాలకు ఎంతమంది పేదలు వస్తున్నారన్న విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లలో రోజువారీగా నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను ఇవ్వాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఒక్కొక్కరి నుంచి పూటకు ఐదు రూపాయలు చొప్పున నామమాత్రపు ధరను వసూలు చేసి ఆహార పదార్థాలను ఇస్తున్నామని సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మతో లబ్ధి పొంది విమర్శల.. వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తో ఎంతో లబ్ధి పొందినవారు నేడు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పై విమర్శలు చేస్తుంటే ప్రజలనవ్వుకుంటున్నారని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ అన్నారు. మంగళవారం జి. ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిట్టా నగేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం మాట్లాడుతున్న కొంతమంది తెలుగుదేశం నాయకులు గతంలో అప్పటి ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ నుండి లబ్ధి పొందిన విషయం జిల్లా ప్రజలందరికీ తెలుసని, అలాంటి నాయకులు నేడు వన్ టైం సెటిల్మెంట్ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అని పత్రికలలో ప్రకటనలు ఇవ్వడం కేఈ శ్యాం కుమార్ శాశ్విత ఎమ్మెల్యే అని పేర్కొనడం సరికాదన్నారు ఎవరైనా సరే ఎమ్మెల్యే కావాలంటే ప్రజల సహకారం అవసరమన్న విషయాన్ని టిడిపి నాయకులు గమనించాలన్నారు. పత్తికొండ నియోజకవర్గం లోని పలు చెరువులలో రూ 36 కోట్ల తో చేసిన అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా కనబడుతున్న వాటికి ఇంతవరకు ప్రభుత్వం ఒక రూపాయి కూడా బిల్లులు ఇవ్వకపోయినప్పటికీ రూ 36 కోట్లు అవినీతి జరిగిందని ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ అసెంబ్లీలో మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన అన్నారు. టమోటా సాగు చేసే రైతులందరికీ ఉపయోగపడే విధంగా టమోటా మార్కెట్ కు దగ్గరైన హెూసూర్ వద్ద అప్పటి ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు భూమి పూజ చేసి ,నిధులు కూడా మంజూరు చేయించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్ అక్కడనుండి స్థలాన్ని మార్చి వేరే చోట నిర్మించేందుకు భూమి పూజ చేసి, మేమే టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు నిధులు మంజూరు చేయించారని చెప్పుకోవడంతో నియోజక ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా వాటిపై ప్రజలు మరిచిపోయే విధంగా ఇలాంటి ప్రకటనలను టిడిపి నాయకులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. తెలుగుదేశం నాయకులకు చేతనైతే తమ తొమ్మిది నెలలో ప్రజలకు ఒక పథకమైన ఇచ్చారా అని, బహిరంగ ప్రజలకు తెలియజేయాలని ఆయన సవాల్ విసిరారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు ఇలాంటి ఆరోపణలు చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడితే మేమంతా సహకరిస్తామని ఆయన అన్నారు.

## బివిఎస్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్....

తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): తుగ్గలి మండలం, తుగ్గలి గ్రామం నందు ఏప్రిల్ 7 వ తేదీన జరుగునున్న శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని పురస్కరించుకుని బోయ వాల్మీకి సమితి తుగ్గలి గ్రామ యూత్ ఆధ్వర్యంలోటెన్నిస్ బాల్,క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఏప్రిల్ 24 న నిర్వహించబడునని ఆర్గనైజర్స్ హంప్పయ్య,బివిఎస్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, ధనంజయ విలేకరులకు తెలిపారు. అలాగే ఎంట్రీ ఫీజు కు ఆఖరి తేదీ ఏప్రిల్ 21 న సాయంత్రం 5:00 గంటలలోపు చెల్లించవలయను అని అన్నారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.15,000,రెండవ బహుమతి రూ. 10,000 ఉంటుందన్నారు. టోర్నమెంట్ ఎంట్రీ ఫీజు చెల్లించేవారు 8790828889, 8466800698, 9666261658 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## గ్రామ సచివాలయ హెల్త్ కార్యదర్శులకు ప్రమోషన్లు....

తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయంన్యూస్) :మండలంలోని రాతన, ఎద్దులదొడ్డి, రాంపల్లి ,ఎర్రగుడి, గ్రామ సచివాలయం లో హెల్త్ కార్యదర్శులు గా పనిచేస్తున్న శ్రీదేవి, దీప ,రోజా, సుజాత లకు మంగళవారము ఎం. పి .హెచ్. ఏ (ఎఫ్) గా ప్రమోషన్లు కల్పిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో దీప ఆర్ఎస్ పెండేకల్ సబ్ సెంటర్ కు, రోజా మారెళ్ళ కు, శ్రీదేవి హెూలగుందకు, సుజాత కు కొలిమిగుండ్ల సబ్ సెంటర్లకు కు బదిలీ చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం







దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :18.03.2025 న దోర్నాల మండలం లోని కటకానిపల్లి మరియు రామచంద్ర కోట గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామం లో సాగు చేసిన పొగాకు, మరియు జామ, మిరప పంటలను సందర్శించడం జరిగింది.అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం, , ఈ పంట నమోదు పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిబ్బంది, మరియు కటకాని పల్లె రామచంద్ర కోట రైతులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మకు నివాళులు అర్పించిన.... వైయస్ జగన్, దద్దాల నారాయణ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించటానికి బాపట్ల జిల్లా మేదరమెట్లకు విచ్చేసిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్..ఈ సందర్భంగా నారాయణ బాగున్నావా అని కరచాలనం చేసి ఆప్యాయంగా పలకరించిన పార్టీ అధినేత వైయస్ జగన్

## నేడు తుగ్గలి లో సామాజిక తనిఖీ కార్యక్రమం... ఎ పి ఒ హేమ సుందర్...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): తుగ్గలి మండలంలోని స్థానికంగా ఉన్న స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఎన్ ఆర్ ఈ జి ఎస్ భాగంలోని సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ఎపిఒ హేమ సుందర్ మంగళవారం తెలిపారు. సోమవారం జరగాల్సిన సామాజిక తనిఖీ కార్యక్రమం జిల్లా అధికారుల పర్యవేక్షణలో గ్రీవెన్స్ డే కార్యక్రమం ఉన్నందున ఎన్ ఆర్ ఈ జి ఎస్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు మండల అధికారులు గ్రీవెన్స్ డే కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేయడం వలన బుధవారం ఎన్ ఆర్ ఈ జి ఎస్ సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన సోషల్ ఆడిట్ కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను గత ప్రభుత్వంలో టి.ఎ లుగా భాద్యతలు నిర్వహించిన ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎన్ ఆర్ ఈ జి ఎస్ కి సంబంధించిన అన్ని వివరాలను మండల స్త్రీ శక్తి భవనంలో జరిగే కార్యక్రమానికి తీసుకుని వచ్చి సామాజిక తనిఖీ కార్యక్రమంలో పాల్గొనాలని మండల ఎ పి ఒ హేమ సుందర్ తెలియజేశారు.

## "రిసైక్లింగ్ హీరోస్" ని గుర్తించి సత్కరించండి...! వేసవిలో తినే దేశీయ పండ్ల గింజలు ఆరబెట్టాలి...! ఒక్క సారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు...! డాక్టర్ ఇయుబి రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ప్రొఫెసర్...!

విశాఖపట్నం. "రిసైక్లింగ్ హీరోస్" ని గుర్తించి సత్కరించండి అని ఆంధ్రా యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ ప్రొఫెసర్ డాక్టర్ ఇయుబి రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఎం విపి కాలనీలోని సమత డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యక్షతన పక్షుల కు మట్టి పాత్రల్లో నీరు ఏర్పాటు చేసిన తర్వాత గ్రీన్ క్లైమేట్ టీం నిర్వహించిన గ్లోబల్ రిసైకిలింగ్ డె సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది రీసైక్లింగ్ ద్వారా పర్యావరణానికి సహాయపడే వ్యక్తులు, సంస్థలు మరియు సంఘాలను గౌరవించడానికి, ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది న్నారు. గ్లోబల్ రీసైక్లింగ్ డే ప్రతి సంవత్సరం మార్చి18 న నిర్వహించబడుతుంది అన్నారు. ఇది పర్యావరణ పరిరక్షణలో రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడానికి, ప్రజలను రీసైక్లింగ్ చేయమని ప్రోత్సహించడానికి ఒక కార్యాక్రమంగా పనిచేస్తుందన్నారు. రీసైక్లింగ్ ద్వారా సహజ వనరులను కాపాడటం, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, భవిష్యత్ తరాల కోసం పర్యావరణ లక్ష్యాలను సాధించడంలో రీసైక్లింగ్ చాలా ముఖ్యమైనది అన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యర్థాలను రిసైకిలింగ్ పద్దతిలో తగ్గించాలని కోరారు. అలాగే ఎకో వైజాగ్ ని, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ భారత్ లు విజయవంతంగా అమలు చేయాలని కోరారు.

## అన్ని బోయినపల్లి విఆర్ కోటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



లింగసముద్రం, మండల రిపోర్టర్ – కే సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలంలోని అన్ని బోయినపల్లి మరియు విఆర్ కోట రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకను మాట్లాడుతూ పీఎం కిసాన్ కింద 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం జమ చేయడం జరిగింది ఈ పథకంలో జమ కాని రైతులు బ్యాంకు బుక్., పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలు తీసుకొని రైతు సేవ కేంద్రంలో ఇవ్వవలసిందిగా కోరడమైనది. వ్యవసాయ అధికారులు మరియు గ్రామంలో రైతులు పాల్గొన్నారు.

## ఇద్దరి పై పెట్రోల్ తో దాడి చేసి హత్య చేసిన నిందితుడు అరెస్ట్.




దోర్నాల మండల రిపోర్టర్– ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం తూర్పు బొమ్మలాపురం గ్రామంలో ఈనెల 7వ తేదీన ఇద్దరి పై పెట్రోల్ తో దాడి చేసి హత్య చేసిన నిందితుడు ఖాసింవలిని అరెస్ట్ చేసినట్లు మార్కాపురం డి.ఎస్.పి నాగ రాజు తెలిపారు. మంగళవారం దోర్నాల పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు మాట్లాడుతూ వారిది కానీ సెంటున్నారా (1–1/2) స్థలము విషయంలో జరిగిన గొడవల్లో భాగంగా ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న దూదేకుల నూర్జహాన్ బి నాగూరు వలి మంచం పైన పండుకొని నిద్రిస్తుండగా మంచం పైన ఐదు లీటర్ల పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు ఖాసిం వలి హత్య చేసినట్లు విచారణలో తేలింది అన్నారు. కాసిం వలి ని చిన్న దోర్నాల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం దోర్నాల ఎస్సై వి మహేష్ పోలీస్ సిబ్బందితో అరెస్ట్ చేశారు అన్నారు. ఖాసిం వలి ని రిమాండ్ కు పంపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు పెద్ద దోర్నాల ఎస్సై వి మహేష్ దోర్నాల పోలీసులు తదితరులు ఉన్నారు.

## మేదరమెట్లలో రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు బాపట్ల జిల్లా మేదరమెట్లలోని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గారి నివాసంలో ఆయన మాతృమూర్తి పిచ్చమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.అనంతరం వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను



పరామర్శించి పిచ్చమ్మ మృతిపై ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పిచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్,మాజీ మంత్రి వర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి,కె. నారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వేమూరు వైసీపీ ఇంచార్జి వరికూటి అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుమారుడు వివాహానికి హాజరైన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



శుభోదయం న్యూస్, గుంటూరు జిల్లా: తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై.. వధూవరులను ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,

## మాజీ ఎమ్మెల్యే కుమారుడు వివాహానికి హాజరైన జై గౌడ ఉద్యమ నాయకులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్



శుభోదయం న్యూస్, గుంటూరు జిల్లా: తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై..వధూవరులను ఆశీర్వదించిన జై గౌడ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్, జై గౌడ ఉద్యమ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శివపార్వతి,జై గౌడ ఉద్యమ నాయకులు వీరమల్లు కార్తీక్ జై గౌడ ఉద్యమ నాయకులు,

## అసెంబ్లీ ఆవరణలో ఫోటో సెషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: అమరావతిలోని ఏపీ అసెంబ్లీ ఆవరణలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో సెషన్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , నారా లోకేష్, మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు,

## మండల అధికారా? వసూళ్ల రాయుడా? మండల పరిషత్ నిధులు పనులు చేయకుండానే తన అనుచర్ల ఖాతాకు జమ




ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): ఆయన ఒక కీలక శాఖకు సంబంధించిన అధికారి మండలాన్ని అభివృద్ధి చేయాల్సిన అధికారి అతను సొంతగా అభివృద్ధి చెందుతున్నాడు. మండల కార్యాలయానికి చుట్టపు చూపుగా వచ్చి తన సొంత పనులు చక్కబెట్టుకుంటున్నాడు. 2014 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వంలో పనిచేసి అధికారి కూటమి ప్రభుత్వం రాగానే ఇక్కడ అధికారిగా చేరి తనకు ఉన్న అధికారంతో అవినీతి చేసి అందిన కాడికి దుండుకుంటున్నాడన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. సదరు అధికారి గతంలో ఈ మండలంలో పనిచేసిన అనుభవంతో మండల పరిషత్ నిధులు అరకొరగా పనులు చేసి, కొన్ని చేయకుండానే మరికొన్ని నిధులు డ్రా చేసుకున్నాడు. మండలంలో మెజార్టీ గ్రామాల్లో హ్యాండ్ పంపులు లేవు ఎక్కడ ఒకటి అరకొరగా కనిపిస్తుంది అయితే అదే అదునుగా చూసుకొని సదరు అధికారి ఒక వ్యక్తి పేరుతో 248000 రూపాయలు బిల్లులు చెల్లించాడు. మండల పరిషత్ కార్యాలయంలో మోటారు బిగింపునకు 120000 రూపాయలు నిధులు చెల్లించాడు. అయితే ఆ మోటారు కొత్తది కొనుగోలు చేసిన 40000 రూపాయలు మాత్రమే ఉంటుంది. కానీ ఇక్కడ మోటారు బిగించిన దాఖలాలే లేవు. పుల్లలచెరువు ఎస్సీ పాలెం లో రోడ్డు పనులు చేసినట్లు నిధులు మార్చుకున్నారు. పెద్ద ఎత్తున మండల పరిషత్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు బలంగా ఉన్నాయి. మండలంలో అధిక శాతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు కావడంతో పనులు చేయకుండానే బిల్లులు చేసి వారి నుంచి భారీగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల పరిషత్ నిధులపై విచారణ జరిపి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## కూటమి ప్రభుత్వం సంచార జాతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి చైర్మన్ పెంద్ర వీరన్న



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: ఏపీ , ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, పెంద్ర వీరన్న బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా బాపట్ల సంచార జాతుల సంఘం కార్యాలయంలో ,సంచార జాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య అధ్యక్షతన, ఆ సంఘం సమావేశం జరిగింది ఈ సమావేశంలో,ముఖ్యఅతిథిగా వైసిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు,ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న, పాల్గొని మాట్లాడుతూ లికూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఎంబీసీ వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంబీసీ వర్గాలకు స్థానిక సంస్థలు 5 శాతం రిజర్వేషన్లను,దేవాలయాల పాలక మండలిల్లో సభ్యత్వాలు, మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ లో ఎస్సీ మైనార్టీలవాలే కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం, ఎంబీసీ వర్గాల వారికి 100 యూనిట్ల నుండి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా, ఆ సామాజిక వర్గాల వారికి గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి అధికారం వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆ సామాజిక వర్గాలను పట్టించుకున్న దాఖలా లేవని, అలాగే ఎంబీసీ కార్పొరేషన్ పాలకమండలి చైర్మన్ డైరెక్టర్లను ఇంతవరకు ప్రకటించలేదని, కూటమి ప్రభుత్వానికి సంచార జాతులు పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన దుయ్యపట్టారు, త్వరలో మేనిఫెస్టోలు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా సంచారజాతులు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని త్వరలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కత్తుల గోపి, దార్ల సురేష్ ,చల్లా చిరంజీవి, కత్తుల వెంకటేశులు, చల్లా కొండయ్య, కత్తుల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార విభాగ అధ్యక్షులు తిరుమల శెట్టి సురేంద్ర పుట్టినరోజు వేడుకలు







(శుభోదయం న్యూస్),మంగళగిరి: నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు తిరుమల శెట్టి సురేంద్ర పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు .ఆత్మకూరు వైస్సార్ సీపీ నాయకులు కొమ్మ దుర్గారావు ఆధ్వర్యంలో తిరుమల శెట్టి సురేంద్ర జన్మదిన వేడుకలుఆత్మకూరు బేకరీ సెంటర్ లో కేకు కట్ చేసి బాణాసంచా కాల్చి యువత కేరింతల మధ్య కొలహాలం గా జరిగిన తిరుమల శెట్టి సురేంద్ర జన్మదిన వేడుకలుఈ కార్యక్రమంలో బల్లెం సునీత ఎంపీటీసీ రామవరప్పాడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుంకర రఘుపతి బాబు, నీలకట్ల మధుబాబు, అమ్మిశెట్టి తిరుపతి రావ్, లింగినేని శివానంద స్వామి, అర్జున్, మోజెష్, బాబు, తనుష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల సంజీవిని పౌష్టికాహారం కిట్లు బాలికలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంపిణీ చేసిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ.

–పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,బాలికలకు ప్రభుత్వం పంపిణీ చేసిన బాల సంజీవిని పౌష్టికాహార కిట్లను గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సంజీవిని పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగానే ఈరోజు అన్ని అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, బాలికలకు ఎండు ద్రాక్ష, గట్టాల చిక్కీలు, బెల్లం, ఖర్జూరపండ్లు, బియ్యం, గుడ్లు, అటుకులు, రాగి పిండి, నూనె, జొన్నపిండి, వంటి పదార్థాలతో కూడిన సంపూర్ణ పోషక కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే ఈ మంచి ప్రోటీన్లతో కూడిన పదార్థాలను ఎప్పటికప్పుడు తిని మంచి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని రకాల పోషక పదార్థాలను తిన్నప్పుడే మనిషికి రోగనిరోధశక్తి పెరిగి ఎటువంటి రోగాలు వచ్చిన కూడా తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాల వర్కర్లు నాగమణి బాయి, భాగ్యలక్ష్మి, పద్మావతమ్మ, రహామత్ బి, వెంకటేశ్వరమ్మ, రేష్మ, తదితర వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై మార్చి 24న ధర్నా...! పోస్టర్ ఆవిష్కరణలో యూనియన్ నాయకులు...!

: క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై మార్చి 24న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపడుతున్నట్టు క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవ అధ్యక్షులు బి. జగన్, అధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కే. పోలినాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఓలా ఉబర్, రాపిడో డ్రైవర్లకు రాడార్ ట్రిప్పులు, ప్రీపెయిడ్ ఆప్షన్ తీసివేయాలని కోరారు. క్యాబ్ డ్రైవర్స్ కు పిఎఫ్ ఈఎస్ఐతో కూడిన సామాజిక భద్రత చట్టం చేయాలన్నారు. డ్రైవర్లకు కష్టమర్లకు ఉపయోగపడేలా ఓలా, ఉబర్, రాపిడో తరహాలో యాప్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైవర్లకు ఉరితాడు వంటి మోటార్ వెహికల్ చట్టం 2019 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా భీమా ప్రీమియం, టోల్గేట్ చార్జీలు తగ్గించి, గ్రీన్ టాక్స్ రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్యాబ్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

## గాంధలో మంచినీటి, రోడ్డు సౌకర్యం కల్పించాలి... సిపిఎం పార్టీ డిమాండ్...

: మండలంలోని కితలంగి పంచాయితీ గాంధ గ్రామంలో మంచినీటి, రోడ్డు సౌకర్యం తక్షణమే కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. అప్పలనర్స, పోతురాజులు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా చైతన్య యాత్ర భాగంగా మంగళవారం గాందా గ్రామంలో ప్రజా చైతన్య యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ గాంధ గ్రామంలో 70 కుటుంబాలు, సుమారు 350 మంది జనాభా కలిగి ఉన్నారని మంచినీటి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు, అలాగే గాంధ గ్రామంలో రోడ్డు సౌకర్యం లేక అనేక సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని మంచినీటి సౌకర్యంతో పాటు రోడ్డు సౌకర్యం కొరకు నిర్మాణ పనులు ప్రారంభించుటకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హేలాపురి విజయ్ కన్ను మూత.

ఏలూరు:ప్రముఖ దిన పత్రిక హేలా పురి న్యూస్ అధినేత.దివంగత బి. ఎం. అనంద్ కుమారుడు విజయ్ గుండె పోటు తో కన్ను మూసారు.ఆయనకు ఇద్దరు సంతానం. అమ్మాయి, అబ్బాయి.మంగళవారం తెల్లవారు ఝూమున స్ట్రోక్ రావడం తో విజయ్ చనిపోయారని తల్లి విజయ కుమారి తెలిపారు. విజయ్ మృతి పట్ల పలువురు జర్నలిస్ట్ లు, నగర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీను బాబు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి నవీనరాజ్, రాష్ట్ర కార్యదర్శి కే ఎస్. శంకర్రావు,ఎపిడబ్ల్యూ జె ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఎస్ డి జబీర్, కార్యదర్శి హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు కే సోమశేఖర్, పెద్దలు బాలసోరి, ఏలూరు నియోజవర్గ అధ్యక్షులు జయరాం, చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు కే చిన్నారావు, దెందులూరు నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు, ఎస్ రుషి రావు, టి వెంకట్రావు, తదితర కమిటీ సభ్యులు తీవ్ర విచారం వేలి బుచ్చారు. వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు.

## విఎంఆర్ లకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలి !

**రామచంద్రపురం :ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డివిజన్లోనూ విద్యుత్ మీటర్ రీడర్స్ ఆందోళనలు చేపట్టారు .రామచంద్రపురం డివిజన్ పరిధిలోని వి.ఎం.ఆర్ లు మంగళవారం స్థానిక విద్యుత్ రెవిన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం వినతి పత్రం అందించారు. తాము నామమాత్రపుజీతాలతోనే పని చేసామని అన్నారు. సుమారు 10 నుండి 15 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థనే నమ్ముకొని పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్స్ ను ప్రవేశపెడుతున్న నేపథ్యంలో వి.ఎం.ఆర్ లు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయా లన్నారు. ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేయగా 2024 ఫిబ్రవరి 20వ తేదీన అడిషనల్ సెక్రెటరీ, డిస్కం సీ.ఎం.డీ లు మీటర్ రీడర్స్ నాయకులతో సమావేశమై తమకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కావున ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి విఎంఆర్ లకు అర్హతను బట్టి షిఫ్ట్ ఆపరేటర్లు గానూ,అటెండర్లు గాను, వాచ్మెన్లు,హెల్పర్లు గాను ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. బ్రహ్మాజీరావు, కె. సుబ్బారావు,కె.శ్రీనివాసు, ముని,సునీల్,రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.**

శుభోదయం

సంపాదకీయం

# ఎంతకాలం ఈ 'పంచాయతీ'!

## (విశ్లేషణ)

రాష్ట్రాల్లో క్రమం తప్పకుండా అయిదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో గద్దెనెక్కేవారు పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల విషయంలో మీనమేషాలు లెక్కించటం పరిపాటయింది.దేశంలో దాదాపు అన్ని చోట్లా ఇదే పోకడ. పల్లెసీమల్లో ప్రజాతంత్ర భావన పెంపొందించి, పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా పనిచేయనివ్వాలని... వాటికవే అభివృద్ధి ప్రణాళికలను స్వతంత్రంగా రూపొందించుకోవటానికి అవకాశమీయాలన్న సంకల్పంతో మూడున్నర దశాబ్దాల క్రితం 73వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చారు.కానీ ఇప్పటికీ చాలా ప్రభుత్వాలు ఆ సంస్కృతికి పాతరేస్తున్నాయని పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇటీవలి నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. గ్రామ పంచాయతీ కాలపరిమితి ముగిసేలోపు లేదా గడువుతీరిన ఆర్నెల్లలోగా ఎన్నికలు పూర్తి చేయాలని రాజ్యాంగంలోని 243 ఈ (3) నిర్దేశిస్తోంది. ఎన్నికలు సకాలంలో నిర్వహించని రాష్ట్రాలకు కేంద్రంనుంచి పంచా యతీలకు రావాల్సిన నిధులు ఆగిపోతున్నాయి. పర్యవసానంగా అభివృద్ధి కుంటుపడుతోంది. గ్రామాలు పారిశుధ్య లేమితో, అందువల్ల కలిగే అంటువ్యాధులతో ఇబ్బంది పడుతున్నాయి.పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయటానికి రాష్ట్ర ప్రభుత్వాలు వేనవేల సాకులు చెబుతుంటాయి. అందులో రిజర్వేషన్ల నిర్ధారణ ఒకటి. పారదర్శకత పాటించకుండా, నిబంధనలకు విలు వీయకుండా రూపొందించే ఆ రిజర్వేషన్లు ఎటూ వివాదాస్పదంగా మారి న్యాయస్థానాల పరిశీలనకు వెళ్తాయని, దాన్ని సాకుగా చూపి ఎన్నికలు వాయిదా వేయొచ్చని చాలా ప్రభుత్వాలు అనుకుంటున్నాయి. ఈ విషయంలో కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అగ్రస్థానంలో ఉంది.ఆఖరుసారి 2006లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన ఆ కేంద్రపాలిత ప్రాంతం ఆ తర్వాతనుంచి ఏదో ఒక కారణం చూపిస్తూ వాయిదాల్లోనే కాలక్షేపం చేస్తోంది. సిగ్గుచేటైన సంగతేమంటే... అక్కడ ఫ్రెంచ్ పాలన సాగినన్నాళ్లు స్థానిక సంస్థలు అద్భుతంగా పనిచేశాయి. అభివృద్ధి పనుల ప్రణాళికలు ఒక క్రమపద్ధతిలో అమలయ్యాయి. తీరా స్వాతంత్ర్యం వచ్చాక ఆ సంస్థలు నీరసించాయి.అధికారంలోకి ఎవరొచ్చినా ఏదో వంకతో వాటి ఎన్నికలు వాయిదా వేస్తూ పోయారు. 1954లో జరిగిన రిఫరెండమ్ ద్వారా భారత్‌లో విలీనానికి మెజారిటీ ప్రజలు సుముఖత వ్యక్తం చేయగా, 1962లో అది పూర్తి స్థాయి కేంద్రపాలిత ప్రాంతమైంది. 1968-2024 మధ్య కేవలం ఒకే ఒక్కసారి 2006లో పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలైనా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పుణ్యమే.అంటే గడిచిన 56 ఏళ్లలో ఒకే ఒక్కసారి మినహా పుదుచ్చేరిలోని 108 పల్లెల బాగోగులు చూసే ప్రజాతంత్ర వ్యవస్థలే లేవన్నమాట! చిత్రమేమంటే... వివిధ అంశాల్లో మొదటి పది స్థానాల్లో నిలిచిన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటివి కూడా సకాలంలో ఎన్నికలు నిర్వహించటంలో విఫలమయ్యాయి. ఇప్పటికి నాలుగేళ్లుగా కర్ణాటకలో పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు లేవు.మహారాష్ట్ర మూడేళ్లనుంచీ, అస్సాం, జమ్మూ-కశ్మీర్ వంటివి రెండేళ్లనుంచీ ఎన్నికలు నిర్వహించటం లేదు. తెలంగాణ, తమిళనాడు, ఉత్తరాఖండ్‌లలో గతేడాది ఎన్నికలు జరగాల్సివుంది. బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది కనుక త్వరలోనే పంచా యతీ ఎన్నికలకు మార్గం సుగమం అవుతుందని ఆశించాలి.రాజ్యాంగంలో ఎన్ని ఉన్నతాశయాలున్నా ఆచరణ సరిగా లేనప్పుడు అవన్నీ నీరుగారి పోతాయి. అందులో పల్లెసీమల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడే పంచాయతీరాజ్ సంస్థలను నిర్లక్ష్యం చేయటం ఒకటి. నిజానికి నిర్దిష్ట కాలంలో సక్రమంగా ఎన్నికలు జరిగేచోట సైతం ఆ సంస్థల పనితీరు ఏమంత ఆశాజనకంగా లేదు. నిధుల విడుదలలో జాప్యం, నాసిరకంగా పనులుండటం, సిబ్బంది కొరత వగైరాలు ఎన్నోవున్నాయి.ఇక మహిళలకు పంచాయతీరాజ్ వ్యవస్థలో పెద్ద పీట వేయాలని 73వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించింది. అందుకోసం వారికి మూడోవంతు స్థానాలు కేటాయించాలని నిర్దేశించింది. అయితే దీన్ని 50 శాతానికి మార్చాలని మెజారిటీ రాష్ట్రాలు భావించాయి. ఒక లెక్క ప్రకారం 21 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు సగం స్థానాలు మహిళలకు కేటాయించాయి. కానీ విషాదమేమంటే... మహిళల పేరుమీద వారి భర్తలో, తండ్రులో అధికారం వెలగబెడుతున్నారు.ఈ విషయంలో జోక్యం చేసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై రెండేళ్ల క్రితం సుప్రీంకోర్టు నిస్సహాయత వ్యక్తం చేసింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఈ సంగతి చూడాలని ఆదేశించింది. అటు తర్వాత ఈ సమస్య పరిష్కారానికి ఒక కమిటీ వేశారుగానీ జరిగిందేమీ లేదు. ప్రజా సేవారంగంలో మహిళలు చొరవగా పాల్గొనటా నికి ఉద్దేశించిన విధానం కాస్తా ఇలా దారితప్పుతోంది.దశాబ్దాల తరబడి పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తూ పోవటంవల్ల పల్లె సీమల్లో వర్ధిల్లాల్సిన ప్రజాస్వామిక వాతావరణం లోపిస్తోంది. తమకున్న వనరులేమిటో, తమ అవ సరాలేమిటో సమీక్షించుకుని ఏయే అభివృద్ధి పనులు చేపట్టాలో నిర్ణయించుకోవాల్సిన పంచాయతీ రాజ్ సంస్థలు నిధుల కోసం బేలగా ఎదురు చూస్తున్నాయి.పల్లెల్లో సమస్యలన్నీ అపరిష్కృతంగా ఉండిపోవటంవల్ల ఆ సంస్థలపై ప్రజలకు ఒక రకమైన చిన్నచూపు ఏర్పడుతోంది. అందుకే పార్లమెంటరీ స్థాయీ సంఘం సూచించినట్టు పంచాయతీరాజ్ ఎన్నికలు సకాలంలో జరిగేలా చూడాలి. పుదుచ్చేరి మాదిరి నిరవధికంగా వాయిదాలతో పొద్దుపుచ్చుతూ, పంచాయతీలను నామ మాత్రావశిష్టంగా మార్చే ప్రభుత్వాలను దారికి తీసుకొచ్చేందుకు కొత్త మార్గాలు వెదకాలి.

# టైటానియం గుండె వచ్చేసింది.. 105 రోజులుగా బతుకుతున్న హృద్రోగి

: "ఇనుములో హృదయం మొలిచెలె" అనే సాంగ్ రజనీకాంత్ రోబో మూవీలో ఉంది. వాస్తవానికి ఇనుములో కాదు.. టైటానియంలో హృదయం మొలిచింది. అవును.. టైటానియంతో కృత్రిమ గుండెను తయారు చేశారు. దీనికి బైవకోర్(%దీఅవాాజూ=%) అని పేరు పెట్టారు. ఇది కూడా పిడికెడు సైజులోనే ఉంటుంది. ఆస్ట్రేలియాకు చెందిన డేనియల్ టిమ్స్ ఈ టైటానియం గుండెను తయారు చేశారు. ఈ గుండెల తయారీ కోసం ఆయన బైవకోర్ పేరుతో ఒక కంపెనీని ఏర్పాటు చేశారు. దానికి అమెరికాలోని కాలిఫోర్నియా, ఆస్ట్రేలియాలోని సౌత్ పోర్ట్‌లలో ఆఫీసులు ఉన్నాయి. డేనియల్ టిమ్స్ తండ్రి ఒక ప్లంబర్. 2001లో టిమ్స్ తండ్రికి గుండె సమస్యలు వచ్చాయి. అప్పటి నుంచే డేనియల్ టిమ్స్ టైటానియం గుండె తయారీపై ఫోకస్ పెట్టారు. తన తండ్రి హార్డ్‌వేర్ స్టోర్‌లోకి వెళ్లి పైపులను, వాల్వ్‌లను జత చేయటంతోనే ఈ పనిని మొదలుపెట్టారు. గుండె రక్త ప్రసరణ వ్యవస్థను అనుకరిస్తూ ఎన్నో డిజైన్లు, ప్రయోగాలు చేశారు. చివరికి ప్రపంచంలోనే తొలి టైటానియం గుండె నమూనాను ఆవిష్కరించారు. దీనితో జంతువులపై ప్రయోగాలు సక్సెస్ అయ్యాయి. దీంతో మనుషులపై టెస్ట్ చేస్తున్నారు. అయితే ఈ గుండె ప్రయోగశాలలో గత నాలుగేళ్లుగా పనిచేస్తూనే ఉండటం విశేషం.

40 ఏళ్ల వ్యక్తి.. 105 రోజులు

ఆస్ట్రేలియాకు చెందిన 40 ఏళ్ల వ్యక్తికి కొన్ని నెలల క్రితం టైటానియం గుండెను(%uఖ్ఖుఅఅబఎ ఎమ్ఖుతీ%) అమర్చారు. దీనితోనే ఆయన గత 105 రోజులుగా జీవిస్తున్నారు. కృత్రిమ గుండెతో ఆస్పత్రి బయట నెలకుపైగా బతికి తొలి వ్యక్తిగా ఈయన రికార్డును క్రియేట్ చేశారు. ఇప్పటివరకు టైటానియం గుండెను ప్రయోగాత్మకంగా ప్రపంచంలో ఆరుగురికి అమర్చారు. దీన్ని అమర్చుకున్న మరో ఐదుగురు ఆస్పత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో గడిపారు. ఆస్ట్రేలియాకు చెందిన వ్యక్తి మాత్రం టైటానియం గుండెను అమర్చుకున్నాక ఇంటికి వెళ్లిపోయాడు. తన రోజువారీ పనులను హాయిగా చేసుకుంటున్నాడు. ఇటీవలే ఆయనకు ఒక దాత దొరికాడు. దీంతో ఆ దాత అసలు గుండెను తీసి.. ఆయనకు అమర్చారు. లోహపు గుండెను తీసేశారు. టైటానియం గుండెను అమర్చబట్టే.. గుండెను దానం చేసే వ్యక్తి దొరికే వరకు ఆయన బతికారని అంటున్నారు.







టైటానియం గుండె గురించి..

టైటానియం గుండె బైవకోర్ విరిగిపోదు. ఇది స్ట్రాంగ్‌గా ఉంటుంది. ఈ గుండెలోని భాగాలేవీ కదలవు. అయస్కాంత ప్రభావంతో తేలే రోటర్ ఒక్కటే కదులుతుంది. టైటానియం గుండెలోని తేలే రోటర్ ఇతర కఠిన ఉపరితలాలను తాకకుండా, రెండు గదుల మధ్య తిరుగుతూ నిరంతరం, తేలికగా రక్తాన్ని పంప్ చేస్తుంది. ఈ గుండె ఎక్కువ కాలం మన్నుతుంది. ఈ గుండెను వాడే క్రమంలో.. కడుపు భాగంలో అమర్చే బ్యాటరీని మాత్రమే మార్చాలి.టైటానియం గుండె బరువు 650 గ్రాములు. 12 ఏళ్ల పిల్లల ఛాతీలోనూ ఇది ఇమిడిపోతుంది. ఈ గుండెలో స్మార్ట్ కంట్రోలర్ ఉంటుంది. ఇది రోగుల పనులు, శ్రమకు అనుగుణంగా రక్త సరఫరాను కంట్రోల్ చేస్తుంది. టైటానియం గుండెను ఇంకా మార్కెట్లో విక్రయాల కోసం అందుబాటులోకి తేలేదు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 వేల మందికి గుండె మార్పిడి సర్జరీలు అవసరం. అయితే 6వేల కన్నా తక్కువ మందే గుండె మార్పిడి సర్జరీలు చేసుకుంటున్నారు. తీవ్రంగా గుండె దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి టైటానియం గుండె బాగా పనికొస్తుంది.

# జగన్ డిస్పైడ్ చేసిన పేరు మార్చిన చంద్రబాబు సర్కార్





ప్రభుత్వాలు మారినంతనే తమ పొలిటికల్ ఎజెండాకు తగినట్లుగా పేర్లు మార్చటం తెలిసిందే. పలుమార్లు ఈ అంశం వివాదాస్పదంగా మారటం.. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఉండటం తెలిసిందే. పేరు మార్పు వ్యవహారంలో అధికార పార్టీ తప్పుల మీద తప్పులు చేస్తుందన్న అభిప్రాయం ఉంటుంది. ప్రజల భావోద్వేగాలకు భిన్నంగా తమకు తోచినట్లుగా నిర్ణయాలు తీసుకోవటం ద్వారా ప్రభుత్వం మీద ఆగ్రహాన్ని వ్యక్తం చేసేలా వ్యవహరిస్తాయన్న మాట తరచూ వినిపిస్తూ ఉంటుంది. తాజాగా అందుకు భిన్నంగా వ్యవహరించింది ఏపీలోని కూటమి సర్కారు.ప్రజల మనోభావాలకు ప్రాధాన్యత ఇస్తూ.. గత ప్రభుత్వాలు చేసిన తప్పుల్ని సరి చేయటం అంత తేలికైన విషయం కాదు. ఈ క్రమంలో తమ నుంచి ఎలాంటి తప్పు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకున్న వైనం కనిపిస్తుంటుంది. ఏపీలోని కూటమి సర్కారు వైఎస్సార్ జిల్లా పేరుకు.. గతంలో ఉన్న కడప పేరును మళ్లీ చేరుస్తూ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ పేరును అలానే ఉంచేసి.. గతంలోని పాత పేరును పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఎవరు అవునన్నా.. కాదన్నా.. కడప పేరును కానీ.. ఆ జిల్లాకు చెందిన మహానేత వైఎస్సార్ ను కానీ విడదీసి చూడలేని పరిస్థితి. అదే సమయంలో ఒక పేరు మీద ఎక్కువ అభిమానాన్ని చూపుతూ.. మరో పేరును తక్కువ చేయటంలోనూ అర్థం లేదు. అప్పట్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించిన తర్వాత.. జిల్లాకు వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణం చేసింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన అప్పటి కూటమి ప్రభుత్వం.. వైఎస్సార్ కడప జిల్లా పేరును కంటిన్యూ చేసింది.2019లో అధికారంలోకి వచ్చిన జగన్ సర్కారు మాత్రం.. జిల్లా పేరులోని "కడప" పేరును తొలగించి.. వైఎస్సార్ పేరును మాత్రమే ఉంచేశారు. రెండు పర్యాయాలు ఉమ్మడి ఏపీకి సీఎంగా వ్యవహరించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కడప జిల్లాకు చెందిన వారన్న సంగతి తెలిసిందే. హెలికాప్టర్ ప్రమాదంలో అనూహ్యంగా మరణించిన వైఎస్ పేరును కడప జిల్లా పేరుకు ముందు తగిలిస్తూనిర్ణయం తీసుకుంటే.. జగన్ ప్రభుత్వం మాత్రం.. ఆ పేరులోని కడప పేరును తొలగిస్తూ అధికారిక నిర్ణయాన్ని తీసుకుంది.దీంతో.. వైఎస్సార్ కడప జిల్లా కాస్తా వైఎస్సార్ జిల్లాగా మారింది. దీనిపై ఆ జిల్లా వాసుల్లోనూ ఒకింత అయిష్టత ఉందని చెబుతారు. తాజాగా కూటమి సర్కారు నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో వైఎస్సార్ జిల్లా పేరుకు కడప పేరును జోడిస్తూ నిర్ణయించింది. అదే సమయంలో వైఎస్సార్ పేరును యథాతథంగా ఉంచేయటం ద్వారా.. పాత పేరును పునరుద్ధరించినట్లుగా చెప్పాలి. జగన్ సర్కారు తీసుకున్న నిర్ణయం కొందరికి మాత్రమే సంతోషానికి గురి చేయగా.. తాజాగా కూటమి సర్కారు తీసుకున్న నిర్ణయం అందరి మనసుల్ని దోచుకునేలా చేసిందన్న అభిప్రాయం వ్యక్తం కావటం గమనార్హం. పేర్ల విషయంలో ప్రభుత్వాలు సహజంగా చేసే తప్పుల్ని కూటమి సర్కారు అధిగమించిందన్న మాట వినిపిస్తోంది.

# భారత ప్రధాని మోదీ 'మంచి మాట' చెప్పారు: చైనా

బీజింగ్: భారత్ తో స్నేహ హస్తం కోసం ఎదురుచూస్తున్న చైనా.. ప్రధాని నరేంద్ర మోదీ చేసి వ్యాఖ్యలను స్వాగతించింది. తమ దేశం భారత్ తో స్నేహం కోసం ఎదురుచూసే వేళ మోదీ ఈ తరహాలో పాజిటివ్ గా మాట్లాడగం నిజంగా అభినందనీయమని చైనా విదేశాంగ ప్రతినిధి మావ్ నింగ్ సంతోషం వ్యక్తం చేశారు.

ఇదే తాము భారత్ నుంచి ఆశిస్తున్నదంటూ సంతోషం వ్యక్తం చేశారు ఆమె.

ఇరు దేశాలది ఎన్నో ఏళ్ల చరిత్ర

భారత్?, చైనాలకు గత కొన్ని శతాబ్దాలుగా చారిత్రాత్మ ఘనతలు ఉన్నాయని, ఈ క్రమంలోనే ఎన్నో గుణపాఠాలు నేర్చుకుని రాటుదేలిన దేశాలు భారత్, చైనాలని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. అమెరికా పాడ్ కాస్టర్, ఏఐ శాస్త్రవేత్త లెక్స్ ఫ్రిడ్ మ్యాన్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్నో అంతర్జాతీయ అంశాలను మోదీ ప్రసావించారు. దీనిలో భాగంగా చైనాతో సంబంధాల గురించి ప్రస్తావించగా మోదీ తనదైన శైలిలో జవాబిచ్చారు. ప్రధానంగా ఇటీవల ఎలిఫెంట్, డ్రాగన్' కలిసి డ్యాన్స్ చేస్తే బాగుంటుందని చైనా చేసిన వ్యాఖ్యలపై పాడ్ కాస్ట్ లో అడగ్గా మోదీ సూటిగా బదులిచ్చారు.

పోటీ అనేది వివాదం కాకూడదు..

ఎక్కడైనా పోటీ అనేది వివాదం కాకూడదని, బేధాభిప్రాయాలు అనేవి ఘర్షణ వాతావరణాకి దారితీయకూడదని అంటూ చైనాను ఉద్దేశించి మోదీ సుతిమెత్తని శైలిలో చెప్పుకొచ్చారు. ఎంతో ఘన చరిత్ర కల్గిన ఇరు దేశాల జీడీపీ.. వరల్డ్ జీడీపీలో 50 శాతానికి పైగానే ఉందన్నారు మోదీ. తమ మధ్య ఎంతో బలమైన సంబంధాలున్నాయనే తాను నమ్ముతున్నానని మోదీ పేర్కొన్నారు.







ఎలిఫెంట్, డ్రాగన్ డ్యాన్స్ కలిసి చేద్దాం

సరిగ్గా పదిరోజుల క్రితం భారత్ తో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఒకరిని ఒకరు కించ పరుచుకోవడం కంటే కలిసి పని చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చాన్నారు వాంగ్ యి. ఆ దేశ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ మీట్ తర్వాత వాంగ్ యి మాట్లాడుతూ.. ' ఢిల్లీ?, బీజింగ్ కలిసే పని చేసే సమయం ఆసన్నమైంది. డ్రాగన్, ఎలిఫెంట్ డ్యాన్స్ కలిసి చేస్తే బాగుంటుంది. ఇరుదేశాలు ఒకరికొకరు సహకరించుకోవాల్సిన అవసరం ఉంది. సహకారంతో పోయేదేమీ ఉండదు. సహకారం ఇచ్చి పుచ్చుకుంటే మరింత బలోపేతం అవుతాం. ఇది దేశ ప్రజలకు, దేశాలకు మంచిది' అని పేర్కొన్నారు. ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన టీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో భారత్ విదేశాంగ? మంత్రి జైశంకర్ తో వాంగ్ యి భేటీ అయ్యారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

కొంత కాలంగా ఇరుదేశాల మధ్య సామరస్య వాతావరణం


2020లో గల్వాన్ ఘటన తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పట్నుంచి నిన్న మొన్నటి వరకూ ఇరు దేశాలు పెద్దగా సమావేశం అయ్యింది కూడా తక్కువే. ఆపై 2024లో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ భేటీ తరువాత .ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం కాస్త చల్లబడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఉన్న చోట నుంచి ఇరు దేశాలు తమ బలగాలను వెనక్కి పిలిపించడంతో అప్పట్నుంచీ సామరస్య వాతావరణం కనిపిస్తోంది.

## ఫిబ్రవరిలో 20 నెలల కనిష్టానికి తగ్గిన భారత్ ఎగుమతులు



న్యూఢిల్లీ : ఫిబ్రవరి నెలలో భారత్ ఎగుమతులు 20 నెలల కనిష్టానికి పడిపోయాయి. ఇది సంవత్సరానికి 10.9 శాతం తగ్గి 36.91 బిలియన్ డాలర్లకు చేరుకుందని భారత వాణిజ్యశాఖ సోమవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. ఎగుమతుల క్షీణతకు గతేడాది ఇదే కాలంలో 41.4 బిలియన్ డాలర్ల హైబేస్ కారణమని నివేదిక తెలిపింది. ఏప్రిల్ 2 నుండి అమెరికా భారత్‌పై విధించనున్న సుంకాలతో భారత్‌లో ఎగుమతుల అంచనా అనిశ్చితిగానే ఉంది. అమెరికా ఇప్పటికే ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాన్ని విధించింది. భవిష్యత్తులో మరిన్ని సుంకాల్ని విధించే అవకాశం ఉందన్న అంచనాలతో అమెరికన్ దిగుమతిదారులు ఆర్డర్‌లను వెనక్కి తీసుకుంటున్న ఆందోళనకరమైన ధోరణి నెలకొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ వస్తువులు, సేవల ఎగుమతుల్లో 800 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని వాణిజ్య కార్యదర్శి సునీల్ బార్త్వాల్ అంచనావేశారు. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం 778 బిలియన్ల విలువైన వస్తువులు, సేవలను ఎగుమతి, దిగుమతి చేసుకుందని వాణిజ్య కార్యదర్శి తెలిపారు. భారత్ నుంచి పెట్రోలియం, రత్నాలు, బంగారు ఆభరణాల ఎగుమతులు ఫిబ్రవరి నెలలో 5 శాతం తగ్గి.. 28.57 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కీలకమైన రత్నాలు, ఆభరణాలు (-20.7 శాతం), ఔషధ ఉత్పత్తులు (-1.5 శాతం), సేంద్రీయ రసాయనాలు (-24.5 శాతం), పెట్రోలియం ఉత్పత్తులు (-29.2శాతం), ఇంజనీరింగ్ వస్తువులు (-8.6 శాతం)మేర తగ్గాయి. బియ్యం ఎగుమతులు (13.2 శాతం), ఎలక్ట్రానిక్ వస్తువులు (26 శాతం), రెడీమెడ్ దుస్తులు (4 శాతం) పెరిగాయి. ఫిబ్రవరిలో సేవల ఎగుమతులు 23.6 శాతం పెరిగి 53.03 బిలియన్లకు చేరుకోగా.. సేవల దిగుమతులు 8.6 శాతం పెరిగి 16.55 బిలియన్లకు చేరుకున్నాయి. మొత్తంగా సేవల ఎగుమతులు, దిగుమతులతో 18.5 బిలియన్ డాలర్ల మిగులు ఏర్పడిందని రిజర్వ్‌బ్యాంకు అంచనా వేసింది.

## 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని కాదు



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షులు ట్రంప్ 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బర్డ్ మంగళవారం వ్యాఖ్యానించారు. రైసినా డైలాగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత్-అమెరికా సంబంధాన్ని విస్తరించడంలో చాలా అవకాశం ఉందని అన్నారు. గత నెల వాషింగ్టన్ డిసిలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ, ట్రంప్‌లు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అంశాలపై దృష్టిసారించారని అన్నారు. ఈ సమావేశాన్ని ఇద్దరు పాతస్నేహితుల పున:కలయికగా అభివర్ణించారు. ట్రంప్ అమెరికా ఫస్ట్ పాలసీ మాదిరిగానే, ప్రధాని మోడీ ఇండియా ఫస్ట్ అనే పాలసీకి కట్టుబడి ఉన్నారని అన్నారు. అమెరికా ఫస్ట్ అంటే అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని తులసి గబ్బర్డ్ అన్నారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం, స్నేహం పెరుగుతూనే ఉంటాయని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. శాంతి భద్రతల స్థిరత్వాన్ని ట్రంప్ కట్టుబడి ఉన్నారని అన్నారు.ు

## పాక్ దురాక్రమణను చిన్న వివాదంగా మార్చేశారు



న్యూఢిల్లీ : కశ్మీర్ అంశంపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "కశ్మీర్ అంశంపై మేం ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాం. అప్పుడు వారు పాక్ దురాక్రమణను రెండు దేశాల వివాదంగా మార్చేశారు. అందులో పలు పాశ్చాత్య దేశాల పాత్ర ఉంది. " అని ఆరోపణలు చేశారు. దాంతో భారత సార్వభౌమత్వాన్ని ప్రపంచం చూసే దృష్టిపై దీని ప్రభావం పడిందని మండిపడ్డారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై చర్చించేందుకు 10న 'రైసీనా డైలాగ్' సమావేశం ఢిల్లీలో జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి స్పందించారు. కశ్మీర్ సమస్య విషయంలో తప్పుడు కథనాలు రూపొందించడంలో యూకె, కెనడా, బెల్జియం, ఆస్ట్రేలియా, యూఎస్‌ఏ కారణమని పరోక్షంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దాంతో భారత్ ఈ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించుకోవడం క్లిష్టంగా మారిందన్నారు. అలాగే పాశ్చాత్య దేశాలు అనుసరించే ద్వంద్వ ప్రమాణాలను ఆయన ఎండగట్టారు. ఈ సందర్భంగా భారత చరిత్రను అర్థం చేసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కశ్మీర్ సమస్యతో పాటు భారత స్వాతంత్ర్య పోరాటం అంతర్జాతీయ సంబంధాల విషయంలో తమ విధానాన్ని ప్రభావితం చేసిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1940ల్లో ప్రజాస్వామ్య దేశంగా ఉండాలని భారత్ నిర్ణయించుకుందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రపంచ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలనే తమ ఆశయానికి ఇది నిదర్శనమన్నారు. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢ సంకల్పం , ప్రముఖ గ్లోబల్ పవర్‌గా ఎదగాలనే లక్ష్యాన్ని ప్రతిబింబించేలా ఆయన ప్రసంగించారు. న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సాన్ , అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసీ గబ్బార్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహాతోపాటు 125 దేశాలకు చెందిన 3500 మంది ప్రతినిధులు రైసీనా డైలాగ్‌లో పాల్గొన్నారు. విదేశీ వ్యవహారాల శాఖతో కలిసి 'అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఓ ఆర్ఎఫ్ ) అనే సంస్థ దీనిని నిర్వహిస్తోంది. ' కాలచక్ర ప్రజలు, శాంతి, భూగోళం ' అనే ఇతివృత్తంపై చర్చలు జరగనున్నాయి.

## ప్రజాస్వామ్యదేశం పోలీస్ రాజ్యంలా పనిచేయకూడదు



న్యూఢిల్లీ : ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్యదేశం పోలీసుల రాజ్యంలా పనిచేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. " ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పనిచేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలు చేసే సంస్థలు , కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోద యోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం , చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీం కోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి.ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోంది." అని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా , జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ, నిందితుడికి బెయిల్ పిటిషన్‌ను ట్రయిల్ కోర్టు , గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించ గలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీం కోర్టు ముందుకు తీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్న చిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరు చేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.


# ఎంతకాలం ఈ 'పంచాయతీ'!




రాష్ట్రాల్లో క్రమం తప్పకుండా అయిదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో గద్దెనెక్కేవారు పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల విషయంలో మీనమేషాలు లెక్కించటం పరిపాటయింది. దేశంలో దాదాపు అన్ని చోట్లా ఇదే పోకడ. పల్లెసీమల్లో ప్రజాతంత్ర భావన పెంపొందించి, పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా పనిచేయనివ్వాలని... వాటికవే అభివృద్ధి ప్రణాళికలను స్వతంత్రంగా రూపొందించుకోవటానికి అవకాశమీయాలన్న సంకల్పంతో మూడున్నర దశాబ్దాల క్రితం 73వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చారు. కానీ ఇప్పటికీ చాలా ప్రభుత్వాలు ఆ సంస్కృతికి పాతరేస్తున్నాయని పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇటీవలి నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. గ్రామ పంచాయతీ కాలపరిమితి ముగిసేలోపు లేదా గడువుతీరిన ఆర్నెల్లలోగా ఎన్నికలు పూర్తి చేయాలని రాజ్యాంగంలోని 243 ఈ (3) నిర్దేశిస్తోంది. ఎన్నికలు సకాలంలో నిర్వహించని రాష్ట్రాలకు కేంద్రంనుంచి పంచా యతీలకు రావాల్సిన నిధులు ఆగిపోతున్నాయి. పర్యవసానంగా అభివృద్ధి కుంటుపడుతోంది. గ్రామాలు పారిశుద్ధ్య లేమితో, అందువల్ల కలిగే అంటువ్యాధులతో ఇబ్బంది పడుతున్నాయి. పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయటానికి రాష్ట్ర ప్రభుత్వాలు వేనవేల సాకులు చెబుతుంటాయి. అందులో రిజర్వేషన్ల నిర్ధారణ ఒకటి. పారదర్శకత పాటించకుండా, నిబంధనలకు విలు వీయకుండా రూపొందించే ఆ రిజర్వేషన్లు ఎటూ వివాదాస్పదంగా మారి న్యాయస్థానాల పరిశీలనకు వెళ్తాయని, దాన్ని సాకుగా చూపి ఎన్నికలు వాయిదా వేయొచ్చని చాలా ప్రభుత్వాలు అనుకుంటున్నాయి. ఈ విషయంలో కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అగ్రస్థానంలో ఉంది. ఆఖరుసారి 2006లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన ఆ కేంద్రపాలిత ప్రాంతం ఆ తర్వాతనుంచి ఏదో ఒక కారణం చూపిస్తూ వాయిదాల్లోనే కాలక్షేపం చేస్తోంది. సిగ్గుచేటైన సంగతేమంటే... అక్కడ ఫ్రెంచ్ పాలన సాగినన్నాళ్లు స్థానిక సంస్థలు అద్భుతంగా పనిచేశాయి. అభివృద్ధి పనుల ప్రణాళికలు ఒక క్రమపద్ధతిలో అమలయ్యాయి. తీరా స్వాతంత్ర్యం వచ్చాక ఆ సంస్థలు నీరసించాయి. అధికారంలోకి ఎవరొచ్చినా ఏదో వంకతో వాటి ఎన్నికలు వాయిదా వేస్తూ పోయారు. 1954లో జరిగిన రిఫరెండమ్ ద్వారా భారత్‌లో విలీనానికి మెజారిటీ ప్రజలు సుముఖత వ్యక్తం చేయగా, 1962లో అది పూర్తి స్థాయి కేంద్రపాలిత ప్రాంతమైంది. 1968-2024 మధ్య కేవలం ఒకే ఒక్కసారి 2006లో పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలైనా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పుణ్యమే. అంటే గడిచిన 56 ఏళ్లలో ఒకే ఒక్కసారి మినహా పుదుచ్చేరిలోని 108 పల్లెల బాగోగులు చూసే ప్రజాతంత్ర వ్యవస్థలే లేవన్నమాట! చిత్రమేమంటే... వివిధ అంశాల్లో మొదటి పది స్థానాల్లో నిలిచిన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటివి కూడా సకాలంలో ఎన్నికలు నిర్వహించటంలో విఫలమయ్యాయి. ఇప్పటికి నాలుగేళ్లుగా కర్ణాటకలో పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు లేవు. మహారాష్ట్ర మూడేళ్లనుంచీ, అస్సాం, జమ్మూ-కశ్మీర్ వంటివి రెండేళ్లనుంచీ ఎన్నికలు నిర్వహించటం లేదు. తెలంగాణ, తమిళనాడు, ఉత్తరాఖండ్‌లలో గతేడాది ఎన్నికలు జరగాల్సివుంది. బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది కనుక త్వరలోనే పంచా యతీ ఎన్నికలకు మార్గం సుగమం అవుతుందని ఆశించాలి. రాజ్యాంగంలో ఎన్ని ఉన్నతాశయాలున్నా ఆచరణ సరిగా లేనప్పుడు అవన్నీ నీరుగారి పోతాయి. అందులో పల్లెసీమల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడే పంచాయతీరాజ్ సంస్థలను నిర్లక్ష్యం చేయటం ఒకటి. నిజానికి నిర్దిష్ట కాలంలో సక్రమంగా ఎన్నికలు జరిగేచోట సైతం ఆ సంస్థల పనితీరు ఏమంత ఆశాజనకంగా లేదు. నిధుల విడుదలలో జాప్యం, నాసిరకంగా పనులుండటం, సిబ్బంది కొరత వగైరాలు ఎన్నోవున్నాయి. ఇక మహిళలకు పంచాయతీరాజ్ వ్యవస్థలో పెద్ద పీట వేయాలని 73వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించింది. అందుకోసం వారికి మూడోవంతు స్థానాలు కేటాయించాలని నిర్దేశించింది. అయితే దీన్ని 50 శాతానికి మార్చాలని మెజారిటీ రాష్ట్రాలు భావించాయి. ఒక లెక్క ప్రకారం 21 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు సగం స్థానాలు మహిళలకు కేటాయించాయి. కానీ విషాదమేమంటే... మహిళల పేరుమీద వారి భర్తలో, తండ్రులో అధికారం వెలగబెడుతున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై రెండేళ్ల క్రితం సుప్రీంకోర్టు నిస్సహాయత వ్యక్తం చేసింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఈ సంగతి చూడాలని ఆదేశించింది. అటు తర్వాత ఈ సమస్య పరిష్కారానికి ఒక కమిటీ వేశారుగానీ జరిగిందేమీ లేదు. ప్రజా సేవారంగంలో మహిళలు చొరవగా పాల్గొనటా నికి ఉద్దేశించిన విధానం కాస్తా ఇలా దారితప్పుతోంది. దశాబ్దాల తరబడి పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తూ పోవటంవల్ల పల్లె సీమల్లో వర్ధిల్లాల్సిన ప్రజాస్వామిక వాతావరణం లోపిస్తోంది. తమకున్న వనరులేమిటో, తమ అవ సరాలేమిటో సమీక్షించుకుని ఏయే అభివృద్ధి పనులు చేపట్టాలో నిర్ణయించుకోవాల్సిన పంచాయతీ రాజ్ సంస్థలు నిధుల కోసం బేలగా ఎదురు చూస్తున్నాయి. పల్లెల్లో సమస్యలన్నీ అపరిష్కృతంగా ఉండిపోవటంవల్ల ఆ సంస్థలపై ప్రజలకు ఒక రకమైన చిన్నచూపు ఏర్పడుతోంది. అందుకే పార్లమెంటరీ స్థాయీ సంఘం సూచించినట్టు పంచాయతీరాజ్ ఎన్నికలు సకాలంలో జరిగేలా చూడాలి. పుదుచ్చేరి మాదిరి నిరవధికంగా వాయిదాలతో పొద్దుపుచ్చుతూ, పంచాయతీలను నామ మాత్రావశిష్టంగా మార్చే ప్రభుత్వాలను దారికి తీసుకొచ్చేందుకు కొత్త మార్గాలు వెదకాలి.

# టెక్కీల తిరుగుబాటు




సాఫ్ట్‌వేర్ ఉద్యోగమనగానే.. మంచి జీతాలు, ఏసీ హాలు, ఖరీదైన కార్లు, అదో దర్జా జీవితమని కొందరు భావిస్తారు. కానీ, వారు కూడా అందరి ఉద్యోగుల్లాగే సమస్యలు ఎదుర్కొంటారని, అర్ధరాత్రి వరకూ ఆఫీసుల్లో పనిచేస్తారని, కుటుంబంతో సరదాగా గడిపే సమయం కూడా దొరకదన్న విషయం సమాజంలో చాలా తక్కువ మందికి తెలుసు? ఇప్పుడిదే అంశంపై సాఫ్ట్‌వేర్ రంగంలో రగిలిన ఉద్యమం నేడు దేశమంతా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల కర్నాటకలోని బెంగళూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులంతా ఉప్పెనలా కదిలారు. 'మేం మనుషులమే..కార్పొరేట్లకు బానిసలం కాదంటూ' రాష్ట్ర రాజధాని 'ఫ్రీడమ్' పార్కు వేదికగా ర్యాలీ తీసి నిరసనలు తెలిపారు. వారికి సీఐటీయూ కూడా మద్దతు తెలిపింది. కార్పొరేట్ దిగ్గజాలను నడిపిస్తున్న ప్రయివేటు సంస్థల యజమానులు ఇటీవలి కాలంలో పనిగంటల పెంపుపై చేసిన వ్యాఖ్యల తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమవ్వడం ఇక్కడ గమనార్హం. కాలంతో పోటీపడే వాటిల్లో ఐటీ రంగం ఒకటి. హైదరాబాద్, చెన్నరులతో పోల్చుకుంటే బెంగళూర్ టెక్ ఉద్యోగులకు కేంద్రం. కంపెనీలు కూడా బాగా ఉండటంతో వలసొచ్చే ఉద్యోగుల సంఖ్య కూడా ఎక్కువే. ఇది యజమానులకు ఓ వరంగా మారింది. అదిరించి, బెదిరించి పని చేయించుకోవడం అలవాటైంది. వేతనం లేని ఓవర్ టైం డ్యూటీ, అవాస్తవిక డెడ్‌లైన్, అనుకూలించని వాతావరణం వల్ల ఉద్యోగులు, తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్నారని అనేక సంస్థలు చేసిన సర్వేల్లో వెల్లడైంది. దీనికితోడు మారిన లైఫ్‌స్టైల్, దీర్ఘకాల ఒత్తిడి, వర్క్‌ప్రెషర్ వల్ల శారీరక, అనారోగ్య సమస్యలతో డెబ్బయి శాతం టెక్కీలు ఇబ్బందులు పడుతున్నారని పలు అధ్యయనాలు తేల్చాయి. అందుకే వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనేది ప్రతి ఉద్యోగి హక్కుగా ఉండాలని, అన్ని పరిశ్రమల్లోలాగే ఐటీలో కూడా లేబర్ చట్టాలను అమలు చేయాలని టెక్కీలు రోడ్డెక్కారు. శ్రమను గుర్తించకుండా కార్మికులను, ఉద్యోగులను ఎనిమిది గంటలకంటే ఎక్కువ పని చేయించుకోవాలనే విధానం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. అందులో ఉద్యోగుల్ని బానిసలుగా చూసే పద్ధతి కూడా బాగా విస్తరించింది. ఎల్అండ్‌టీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి ఉద్యోగులు వారంలో డెబ్బయి నుంచి తొంభై గంటలు పనిచేయాలన్నారు. ఓలా ఫౌండర్ విష్ అగర్వాల్ "శని, ఆదివారం వారాంతపు సెలవులు అనేది భారతీయ సంస్కృతి కాదు. ఇది విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నది. మన సంస్కృతి ప్రకారం నెలకి రెండు రోజులు సెలవుంటే సరిపోతుంది"అన్నారు. ప్రపంచ కుబేరుడు, ఎలన్‌మస్క్ వారానికి తొంభై నుంచి వంద గంటలు పనిచేయాలన్నాడు. మారిన ప్రపంచ రాజకీయ పరిస్థితులు, కేంద్రంలో కార్పొరేట్ల అనుకూల సర్కార్, వ్యాపారాల్లో మితిమీరిన లాభాపేక్ష, వాటి పర్యావసనాలే ఈ బరితెగింపు మాటలన్నది స్పష్టం. అందుకే కారల్ మార్క్స్ పెట్టుబడిలో చెప్పిన ఒక మాటను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. "యంత్రాలు విలువను సృష్టించవు. అవి నిర్జీవ శ్రమకు ప్రతిరూపాలు. అవి కూడా గతకాలపు మనుషులు చేసినవే. అందులో కూడా శ్రమ నిక్షిప్తమై ఉంది. కానీ ఆ శ్రమకు కొత్తగా అదనంగా చేరేది లేదు. మనిషి సృజనాత్మకతతో లేదా తన కండరాలతో చేసే పనివల్ల ఎప్పటికప్పుడు కొత్త అదనపు విలువను సృష్టిస్తాడు. సజీవ శ్రమవల్లనే విలువ ఉత్పత్తి అవుతుంది. అదనపు ఉత్పత్తికి విలువ సమకూరుతుంది. నిర్జీవ శ్రమవల్ల కాదు." అన్నారు. అందుకే కార్పొరేట్ యజమానులకు ఉద్యోగులు మనుషుల్లాగా కనపడటం లేదు.యంత్రాల్లాగా కనపడుతున్నారు. తమ లాభాల కోసం పనిచేయాల్సిన మిషన్స్‌లా చూస్తున్నారు.ఈ ధోరణి అత్యంత ప్రమాదకరం. అసలు కార్మికుడైనా, ఉద్యోగి అయినా రోజుకు ఎన్నిగంటలు పనిచేయాలి? అన్న అంశంపై పద్దెనిమిదో శతాబ్దం, పారిశ్రామిక విప్లవం ప్రారంభకాలంలోనే అనేక చర్చలు జరిగాయి. సోషలిస్టు ఉద్యమాలు నడిచాయి. 24 గంటల్లో 8గంటల పని, 8గంటల నిద్ర, 8 గంటలు వ్యక్తిగత అవసరాలు, లేదంటే కుటుంబంతో గడిపే సమయంగా విభజించి చివరకు ఎనిమిది గంటల పనిని హక్కుగా పోరాడి సాధించుకున్నారు. ఇప్పుడు రోజుకు 14గంటల నుంచి 16 గంటలు పనిచేయాలని ఒత్తిడిచేస్తే వారి శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉంటుంది? అందుకే "పెట్టుబడిదారులు కార్మికులను ఎక్కువ గంటలు పని చేయించడం ద్వారా వాళ్లను మృత్యువుకు దగ్గర చేస్తున్నారు." అంటారు మార్క్స్. ఇది ఒక్క సాఫ్ట్‌వేర్ రంగంలోనే కాదు, ప్రతి రంగంలోనూ దీన్ని జొప్పించే వ్యూహం చాపకింద నీరులా సాగుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలైతే గనుక రేపు కార్మికులు, ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది.అందుకే బెంగళూర్‌లో టెక్కీలు చేపట్టిన ఉద్యమం, రేపు దేశమంతా వ్యాపిస్తుందనడంలో సందేహం లేదు.

## దేశ సంపదను విదేశాలకు దోచిపెట్టారు మాజీ అధ్యక్షులపై ట్రంప్ మండిపాటు

# వారంతా మూరులు



వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షులను ట్రంప్ అత్యంత మూరు?లుగా అభివర్ణించారు. వారు దేశ సంపదను విదేశాలకు దోచిపెట్టారని, తాము ఏమి చేస్తున్నారో కూడా వారికి తెలియలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆ సంపదలో కొంత భాగాన్ని తిరిగి తాను అమెరికాకు తీసుకొస్తున్నానని ఆయన చెప్పుకొచ్చారు. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై విధించిన సుంకాలకు మినహాయింపులు ఇచ్చే యోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. అమెరికా వాణిజ్య భాగస్వాములపై ఏప్రిల్ 2వ తేదీ నుంచి ప్రతీకార సుంకాలు విధిస్తామని పునరుద్ఘాటించారు. తన వాణిజ్య చర్యల నుంచి ఏ దేశాన్నీ వదిలేది లేదని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. 'ఏప్రిల్ 2వ తేదీ మా దేశానికి విముక్తి దినోత్సవం. కొందరు మూరు?లైన అధ్యక్షులు దేశ సంపదను విదేశాలకు దోచిపెట్టారు. అసలు వారు ఏం చేస్తున్నారో కూడా వారికి తెలియదు. విదేశాలకు తరలిపోయిన సంపదలో కొంత భాగాన్ని ఆ రోజున స్వదేశానికి రప్పిస్తాము' అని అన్నారు.ద'వారు మాపై సుంకాలు విధించారు. మేము కూడా వారిపై విధిస్తాము. దీనికితోడు ఉక్కు, అల్యూమినియంపై అదనపు సుంకాలు వసూలు చేస్తాం' అని వాణిజ్య భాగస్వాములను ఉద్దేశించి ట్రంప్ చెప్పారు. చైనా దిగుమతులపై 20 శాతం సుంకం విధించిన అమెరికా ఉక్కు, అల్యూమినియంపై 25 శాతం లెవీ విధించింది. ఉత్తర అమెరికా వాణిజ్య ఒప్పందం కింద ఆటో ఉత్పత్తిదారులకు కల్పించిన నెల రోజుల రాయితీలో భాగంగా కెనడా, మెక్సికో వస్తువులపై విధించిన 25 శాతం సుంకాన్ని ఈ నెల 6వ తేదీ వరకూ నిలిపివేసింది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగిస్తూ కొన్ని దేశాలు అమెరికా వస్తువులపై అధికంగా, అన్యాయంగా సుంకాలు విధిస్తున్నాయని ఆరోపించారు. వాటి ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు వసూలు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా భారత్‌పై కూడా విరుచుకుపడుతూ అది వంద శాతం కంటే ఎక్కువ సుంకాన్ని వసూలు చేస్తోందని చెప్పారు. కాగా భారత్‌పై అమెరికా ఇప్పటి వరకూ ప్రతీకార సుంకాలు విధించలేదని కేంద్ర ప్రభుత్వం గత మంగళవారం పార్లమెంటుకు తెలియజేసింది. వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు జరపాలని రెండు దేశాలు యోచిస్తున్నాయని చెప్పింది. మార్కెట్ అవకాశాలను పెంచేందుకు, దిగుమతి సుంకాన్ని తగ్గించేందుకు, టారిఫ్ యేతర అవరోధాలను తొలగించేందుకు, సరఫరాలను మెరుగుపరచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వివరించింది.

### గ్రీన్‌కార్డు హెూల్డర్లపై తనిఖీలు నిర్బంధాలు

ఇదిలావుండగా భారతీయులు సహా అమెరికాలో గ్రీన్‌కార్డులు ఉన్న వారిని లక్ష్యంగా చేసుకొని ఇమ్మిగ్రేషన్ అటార్నీలు రెండో దశ తనిఖీలు ముమ్మురం చేశారు. విమానాశ్రయాల్లో ప్రవేశించకుండా అమెరికా కస్టమ్స్, సరిహద్దు రక్షణ అధికారులు వారిని రాత్రికి రాత్రే నిర్బంధించారు. గ్రీన్‌కార్డులు స్వాధీనం చేయాల్సిందిగా కొందరిపై ఒత్తిడి తెచ్చారు. దీంతో శీతాకాలం స్వదేశంలో గడిపి తిరిగి అమెరికాలోని పిల్లల వద్దకు పయనమైన వృద్ధులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఐ-407 పత్రంపై సంతకం చేసి గ్రీన్‌కార్డులను స్వచ్ఛందంగా అప్పగించాల్సిందిగా వారిపై అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. అయితే అధికారుల ఒత్తిడికి తలొగ్గి గ్రీన్‌కార్డులు అప్పగించవద్దని సియాటెల్‌కు చెందిన ఇమ్మిగ్రేషన్ అటార్నీ కృపా ఉపాధ్యాయ సూచించారు. గ్రీన్‌కార్డులు కలిగి ఉన్న వారు సంవత్సర కాలం అమెరికా వెలుపల గడిపినప్పుడే వారు తమ నివాస హక్కును కోల్పోతారు. అయినప్పటికీ గ్రీన్‌కార్డులు ఉన్న వారు న్యాయస్థానంలో దీనిని సవాలు చేయవచ్చు. అయితే గ్రీన్‌కార్డును విమానాశ్రయంలో అప్పగిస్తే మాత్రం వారు ఆ హక్కును కోల్పోతారు.